Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక


MAHESH KUMAR KOVURY CELL.9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 176 పేజీలు - 08
బుధవారం, సెప్టెంబర్ 20, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## బ్రిటీషర్ల నుంచి అధికారం..

### - 4 వేల చట్టాలకు ఆమోదం



- పాత పార్లమెంట్ భవనం వీడ్కోలు కార్యక్రమం
- సెంట్రల్ హాల్‌లో సమావేశమైన లోక్‌సభ, రాజ్యసభ
- ఈ భవనం నుంచి 86 సార్లు ప్రసంగించిన రాష్ట్రపతులు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల రెండో రోజు మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమయ్యింది. నూతన పార్లమెంట్ భవనంలోకి తరలివెళ్లే ముందు ఉభయసభల సభ్యులు పాత భవనంలోని సెంట్రల్ హాల్‌లో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ సహా కేంద్ర మంత్రులు, బీజేపీ నేతలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ వారసత్వంపై ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సెంట్రల్ హాల్ ఎన్నో చారిత్రక ఘట్టాలకు సాక్ష్యంగా నిలిచిందని మోదీ తెలిపారు. పాత పార్లమెంట్ భవనం ఇకపై సంవిధాన్ సదన్ గా ఉంటుందని ప్రధాని ప్రకటించారు. 'పార్లమెంట్‌లో ఈ సమావేశం ఎంతో భావోద్వేగంతో కూడుకుంది ఈ సెంట్రల్ హాల్ ఎన్నో చారిత్రక ఘట్టాలకు సాక్షి. మన రాజ్యాంగం ఇందులోనే రూపుదిద్దుకుంది. బ్రిటిషర్ల నుంచి రాజ్యాధికారం అందుకున్నది కూడా ఈ సెంట్రల్ హాల్‌లోనే 1952 నుంచి 41 మంది వివిధ దేశాధినేతలు ఇక్కడే ప్రసంగించారు. రాష్ట్రపతులు 86 సార్లు ఇక్కడ తమ ప్రసంగాలను వినిపించారు ఇక్కడి నుంచే 4 వేలకుపైగా చట్టాలను ఆమోదించుకున్నాం అనేక కీలక చట్టాలకు ఉమ్మడి సమావేశాల ద్వారా ఏకాభిప్రాయం సాధించుకున్నాం. తీవ్రవాద వ్యతిరేక చట్టాలు, ట్రిపుల్ తలాక్ చట్టాలు ఇక్కడే ఆమోదం పొందాయి ఆర్టికల్ 370 నుంచి విముక్తి కూడా పార్లమెంట్ ద్వారానే జరిగింది దాంతో ప్రస్తుతం జమ్మూ కశ్మీర్ శాంతిపథంలో పయనిస్తోంది' అని ప్రధాని వెల్లడించారు. ఇదే సమయంలో తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా కీలక నిర్ణయాలు తీసుకుంటోందని మోదీ స్పష్టం చేశారు. మా ప్రభుత్వ నిర్ణయాలతో భారత్‌లో కొత్త చైతన్యం వస్తోందని వ్యాఖ్యానించారు.

మనం ఎంత వేగంగా నిర్ణయాలు తీసుకుంటామో ఫలితాలు అంత వేగంగా వస్తాయన్నారు. 'సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో దేశ యువత ముందువరుసలో ఉంది ప్రజల ఆకాంక్షలు ఉజ్వలంగా ఎగసిపడుతున్నాయి వాటిని అందుకునే ప్రయత్నం నిరంతరం సాగాలి అందుకే కాలం చెల్లిన చట్టాలకు ముగింపు పలికి కొత్త చట్టాలను స్వాగతించాలి పెద్ద నిర్ణయాలు తీసుకోకుండా పెద్ద మార్పులు తీసుకురాలేం ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ త్వరలో మూడో ఆర్థిక వ్యవస్థగా మారుతుంది' అని మోదీ తెలిపారు. అలాగే ప్రపంచంలో నైపుణ్యం ఉన్న మానవ వనరుల కొరత ఉందని, దానిని భారత్ పూరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రారంభమైన
# నూతన పార్లమెంటు

### - ఇక నవ భారత ప్రయాణం ఇక్కడి నుంచి



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** నూతన పార్లమెంటు భవనం ప్రారంభమైంది. ఎంపీలు మంగళవారం పాత పార్లమెంటు భవనంలోని సెంట్రల్ హాల్ నుంచి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు నడుచుకుంటూ కొత్త భవనానికి వెళ్లారు. ఉభయ సభలను ఉద్దేశించి మోదీ చేసిన ఉద్విగ్న భరిత ప్రసంగం అనంతరం ఎంపీలందరూ ఉత్సాహంగా నూతన భవనం వైపు అడుగులు వేశారు. ముందు ప్రధాని నడుస్తుండగా.. ఎంపీలు, మంత్రులు భారత్ మాతా కీ జై, వందే మాతరం అని నినాదాలు చేస్తూ ఆయన అనుసరించి వెళ్లారు. ఎంపీల నినాదాలతో కొత్త పార్లమెంటు భవనం ప్రాగణమంతా కోలాహలంగా మారింది. సెంట్రల్ హాల్‌లో ఉండే రాజ్యాంగ పుస్తకాన్ని కూడా నూతన పార్లమెంటుకు తరలించారు.

#### నూతన పార్లమెంటులో ప్రారంభమైన కార్యకలాపాలు

కొత్త భవనంలోకి వెళ్లిన వెంటనే జాతీయ గీతం ఆలపించారు. తర్వాత సభ్యులందరూ వారి వారి సీట్లలో కూర్చున్నారు. అనంతరం పార్లమెంటు కార్యకలాపాలను ప్రారంభించారు. తొలుత స్పీకర్ ఓం బిర్లా మాట్లాడారు. కొత్త పార్లమెంటు భవనంలో లోక్‌సభ కార్యకలాపాలు ప్రారంభిస్తున్నామని, ఇది ప్రజాస్వామ్య చరిత్రలో 6లో

## సీమ కష్టాలు
# తెలిసిన వ్యక్తిని

### - డోన్ సభలో సీఎం జగన్



డోన్ (ప్రశ్న న్యూస్) హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు సీఎం జగన్. ఈ సందర్భంగా హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. అనంతరం డోన్ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాయలసీమ నీటి కష్టాలు తనకు తెలుసు అన్నారు. ఇక్కడ వర్షపు నీటితోనే పంటలు పడుతున్నాయని వేరే ఆధారం లేదన్నారు. ఈ ప్రాంత ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా సాగునీటి కోసం చర్యలు చేపట్టామన్నారు. గతంలో డోన్‌లో ఒక్క ఎకరం కూడా ప్రత్యేక ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా పండే పరిస్థితి లేకుండేదన్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల కష్టాలను పట్టించుకోలేదని విమర్శించారు. ఎన్నికలకు 4 నెలల ముందు చంద్రబాబు జీవోలు, శంకుస్థాపనలతో హడావుడి చేశారే తప్ప చిత్తశుద్ధితో పని చేయలేదని ఆరోపించారు. 6లో

## 6 గ్యారంటీలు అంటే
# 6 నెలలకి ఒక సీఎం

- కాంగ్రెస్ హామీలపై మంత్రి హరీష్ సెటైర్లు
- అది సంతకం లేని పోస్ట్‌డేటెడ్ చెక్ అని ఎద్దేవా
- త్వరలోనే పార్టీ మేనిఫెస్టో వెల్లడిస్తామని వ్యాఖ్య



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తుక్కుగూడ విజయభేరి సభతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల శంఖారావం పూరించిన సంగతి తెలిసిందే. ఆ సభలో సోనియా గాంధీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే 6 గ్యారంటీలను ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ హామీలపై అధికార బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. తాజాగా మంత్రి హరీష్ రావు స్పందించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీల కార్డ్ సంతకం లేని పోస్ట్‌డేటెడ్ చెక్ లాంటిదని ఆయన ఎద్దేవా చేశారు. ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏమీ చేయకుండా తెలంగాణలో అమలు కాని హామీలు ఇస్తున్నారని విమర్శించారు. మెదక్ జిల్లా 6లో

# భారత్ - కెనడా మధ్య చిచ్చు



- ఖలీస్థానీ నేత హత్యపై కెనడా ప్రధాని ఆరోపణలు
- భారతీయ రాయబారిని బహిష్కరించిన కెనడా
- తీవ్రంగా స్పందించిన అమెరికా
- తీవ్రంగా పరిగణించిన భారత ప్రభుత్వం

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఎన్ఐఏ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ నేత హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ ఏజెంట్ల పాత్ర ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడ్ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా, కెనడాప్రధాని ఆరోపణలపై అగ్రరాజ్యం అమెరికా స్పందించింది. ట్రూడో ప్రస్తావించిన అంశాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. 6లో

## తెలుగు రాష్ట్రాలపై
# మహిళా రిజర్వేషన్ బిల్లు ఎఫెక్ట్

### - అన్ని సీట్లు కేటాయించాల్సిందేనా.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. వివిధ రాజకీయ పార్టీలు, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్న వేళ అనూహ్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపింది. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలైతే లోక్ సభ, రాజ్యసభ, శాసనసభల్లో మహిళలకు ప్రాధాన్యం పెరగనుంది. లోక్ సభలో 181



పార్లమెంట్ స్థానాలు, రాజ్యసభలో 80కిపైగా స్థానాలను మహిళలకే కేటాయించాల్సి ఉంటుంది. ప్రస్తుతం లోక్ సభలో 82 మంది మహిళా ఎంపీలు మాత్రమే ఉన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును రెండు సభలు ఆమోదిస్తే ప్రస్తుతం ఉన్న ఎంపీలకు మరో వంద మంది ప్రాతినిధ్యం దక్కనుంది.

#### బిల్లుతో బీఆర్ఎస్ అభ్యర్థులను మార్చుకోవాల్సిందేనా.?


మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రభావం తెలుగు రాష్ట్రాలపై తీవ్రంగా ప్రభావం చూపనుంది. తెలంగాణలో ప్రస్తుతం 119 అసెంబ్లీ స్థానాలు, 17 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. 119 నియోజకవర్గాల్లో దాదాపు 40 అసెంబ్లీ స్థానాలను మహిళలకే కేటాయించాల్సి ఉంటుంది. అదే విధంగా 17 పార్లమెంట్ స్థానాల్లో ఇంచుమించు 6 సీట్లు మహిళలకే ఇవ్వాల్సి ఉంటుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందితే, బీఆర్ఎస్



కు కొత్త చిక్కులు ఎదురుకానున్నాయ్. 115 అసెంబ్లీ స్థానాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించారు. మరో నాలుగు సీట్లకు మాత్రమే అభ్యర్థులను పెండింగ్ లో పెట్టారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో బీఆర్ఎస్, దాదాపు 6లో

# చంద్రబాబుకు తప్పని నిరీక్షణ

- క్వాష్ పిటిషన్‌పై వాదనలు పూర్తి
- స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తీర్పు రిజర్వు
- 2 రోజుల్లో జడ్జిమెంట్ వచ్చే అవకాశం



అమరావతి (ప్రశ్న న్యూస్) టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటీషన్ పైన హైకోర్టులో సుదీర్ఘ విచారణ సాగింది. చంద్రబాబు తన పైన అక్రమంగా కేసు నమెదు చేసారని క్వాష్ పిటీషన్ దాఖలు చేసారు. రిమాండ్ రివ్యూ పిటీషన్ సైతం దాఖలు చేసారు. చంద్రబాబు తరపు న్యాయవాదులు సీఐడీ లాయర్లు ఈ పిటీషన్ పైన తమ వాదనలు వినిపించారు. ఇద్దరి వాదనలు విన్న హైకోర్టు ఈకేసు తీర్పును రెండ్రోజులకు రిజర్వ్ చేసింది. ఈ కేసులో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే, సిద్దార్థ్ లూథ్రా వర్చ్యువల్ గా వాదనలు వినిపించారు. అసలు ఈ కేసుతో చంద్రబాబుకు సంబంధం లేదని కోర్టుకు నివేదించారు. చంద్రబాబు అరెస్ట్ చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. చంద్రబాబు 6లో

## తెలంగాణలో ఎప్పటినుంచో
# 50 శాతం రిజర్వేషన్

### - మహిళా బిల్లుపై కేటీఆర్ ఆసక్తికర ట్వీట్




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దాదాపు 3 దశాబ్దాలుగా చట్టంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లు ను కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 19న మంగళవారం మధ్యాహ్నం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ విషయంపై మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కొన్ని విషయాలలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని మహిళలకు రిజర్వేషన్ కల్పించే బిల్లుపై స్పందించారు. ఈ బిల్లు పట్ల ఓ భారతీయుడిగా తనకు చాలా గర్వంగా ఉందన్నారు. ఎంతో మందికి ప్రయోజనం చేకూర్చే అంశానికి అందరూ మద్దతు తెలపాలన్నారు. ఈ మేరకు మంత్రి కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు.

#### తెలంగాణలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు..

దేశంలో నేడు మహిళలకు చట్ట సభల్లో 33 శాతం 6లో

# గ్లాస్ ఈజ్ బ్యాక్

- ఎన్నికలు సమీపిస్తున్న వేళ జనసేనకు శుభవార్త
- గాజు గ్లాసును ఎన్నికల గుర్తుగా కేటాయించిన ఈసీ
- హర్షం వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్



# మీ స్క్రిప్ట్ రైటర్‌ను మార్చుకోండి పప్పూజీ

### - రాహుల్ గాంధీకి బండి సంజయ్ కౌంటర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ విభజనపై ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య మాటల తూటాలకు కారణమయ్యాయి. పాత అసెంబ్లీ భవనంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ వాజ్‌పేయీ హయాంలో ఉత్తరాఖండ్, 6లో

# 6 పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తాం

### ఇంటింటికి కాంగ్రెస్ గ్యారెంటీ పథకాల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత తుక్కుగూడ విజయభేరి సభలో ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావ్, ఆళ్ళ మురళి, తూము చౌదరి అన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు లక్ష్మీదేవిపల్లి మండలం హమాలీ కాలనీ పంచాయతీలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలను వివరించారు. స్థానిక కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను గురించి వివరిస్తూ గ్యారెంటీ కార్డులు అందజేశారు. పేద మధ్య తరగతి ప్రజల కష్టాలు పోగొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ 6 పథకాలను అమలు చేస్తామన్నారు. సొంతిల్లు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు, ఇంటి నిర్మాణం కోసం రూ. 5లక్షలు ఆర్థిక సాయం, తెలంగాణ కోసం పోరాడిన తొలి మలి దశ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇస్తామన్నారు. చేయూత పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రతి నెలా రూ. 4,000 పింఛన్ ఇస్తామన్నారు. పేదలకు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ. 10 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పిస్తామన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు పంట పెట్టుబడి సాయంగా ఎకరానికి రూ. 15,000 చెల్లిస్తామని కౌలు రౌతులకు కూడా దీన్ని వర్తింపజేస్తామన్నారు. వ్యవసాయ కూలీలకు ఏటా రూ. 12,000 సాయం అందిస్తామని, వరి పండించే వారికి మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు రూ. 500 బోనస్ ఇస్తామని వివరించారు. గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఇక మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెలా రూ. 2,500 ఆర్థిక సాయం, రూ. 500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు. యువ వికాసం పథకం ద్వారా విద్యార్థులకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించనున్నామని, ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలు రాసే వారికి ఉచిత కోచింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ వివరించినట్టు చెప్పారు. కర్ణాటక రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, తెలంగాణలో కూడ ప్రభుత్వ ఏర్పాటు తర్వాత 6 కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను సామాన్య నిరుపేద ప్రజలకు తప్పకుండా అందజేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోని తెచ్చేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, పార్టీ అభిమానులు కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక



నాయకులు సర్పంచ్ సుజాత, ఉప సర్పంచ్ దయల్ సమ్మయ్య, రావు మధు, కొంపెల్లి వీరయ్య, మొలాలి, చోటే, చింత రమేష్, జ్ఞానముత్యం, మనోహర్, నరేష్, కనకరాజు, రాజు, సాయి, పాషా, క్రాంతి, సాయి, కనకరాజు, వెంకటేష్, రవి, బాలప్రసాద్ సత్తి రెడ్డి, వనమా రాము, అయూబ్, సతీష్, ఉదయ్ కుమార్, శేఖర్, సర్వేశ్వర రావు, సురేష్, పండు, నాగేంద్ర, ప్రవీణ్, రాకేష్ మణి, శ్రీకుమార్ యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### ప్రత్యేక పూజలు చేసిన బొమ్మిడి శ్రీకాంత్



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) చుంచుపల్లి మండల కేంద్రంలో సోమవారం వినాయక చవితి నవరాత్రోత్సవాల సందర్భంగా బొమ్మిడి శ్రీకాంత్ గణపతి విగ్రహాన్ని నెలకొల్పారు.

16 అడుగుల గణపతి స్వామిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తండపోతండాలుగా వస్తున్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతు పూజలు నిర్వహించారు.

## అంగన్ వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

### అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు నేరవేర్చాలి.

### నిరవధిక సమ్మె లో పాల్గొని సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



మంథని( ప్రశ్న న్యూస్ )మంథని మండల కేంద్రంలో తాహాసిల్దార్ కార్యాలయం ముందు గత కొన్ని రోజుల నుండి అంగన్ వాడి ఉద్యోగుల చేస్తున్న సమ్మెకు ఎమ్మెల్యే శ్రీధర్ బాబు సంఘీభవం తెలిపారుఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్ వాడి ఉద్యగులను పర్మినెంట్ చేయాలనీ,కనీస వేతనం రు 26000 వేలు జీతం ఇవ్వాలని,పెన్షన్ %జూ×%, ఉద్యగులు గా భద్రత సౌకర్యం కల్పించాలని వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ,రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలు నిర్ణయించాలనీ ,ప్రమాద బీమా సౌకర్యం రూ. 5 లక్షలు చెల్లించాలనీ వారి న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారం చేయాలనిఎమ్మెల్యే శ్రీధర్ డిమాండ్ చేశారు.వెంటనే ప్రభుత్వం స్పదించి అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి డిమాండ్ చేసారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ ఉద్యోగులకు సముచిత స్తానం కల్పిస్తాం అని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు

## అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

### -టిపిసిసి ప్రధాన కార్యదర్శి జెరిపెటి జైపాల్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జెరిపేటి జైపాల్ అన్నారు. మంగళవారం శేరలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీకి చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారిని కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దాల కలను,ఆకాంక్షలను, నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ అని,తెలంగాణను ఉన్నత స్థాయిలో చూడాలన్నదే ఆమె లక్ష్యమన్నారు.అందులో భాగంగానే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన తొలి క్యాబినెట్ లోనే 6 గ్యారంటీ హామీలను అమలు చేస్తామని గుర్తు చేశారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందన్నారు. ఆరు గ్యారెంటీ హామీలను కచ్చితంగా అమలు చేస్తామని, వాటికి ఆకర్షితులై వివిధ పార్టీల నుండి భారీ ఎత్తున నాయకులు,కార్యకర్తలు, వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించి ఈ రాక్షస పాలనను తరిమి కొడుతుందని భీమ వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ జహంగీర్, డివిజన్ ఉపాధ్యక్షుడు ఎం. శ్రీనివాస్,నాయకులు ఖాజా అజీముద్దీన్, రాజేందర్, పోచయ్య,రేవెళ్ల రాజేష్,నాయకులు, కార్యకర్తలకు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయితీ అధికారి ఆదేశాలు బేఖాతరు

### నెల రోజులు దాటినా చర్యలు తీసుకొని వైనం



మంథని,( ప్రశ్న న్యూస్)మంథని మండల పరిధిలోని గుంజపడుగు గ్రామంలో గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న కట్టడాన్ని తొలగించాలని చేసిన ఫిర్యాదు పై జిల్లా పంచాయతీ అధికారి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన మండల అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. అధికార పార్టీ నాయకులకు జడ్సి చర్యలు తీసుకోవడానికి ముందుకు రావడంలేదని తెలుస్తోంది. అక్రమ కట్టడాన్ని కూల్చివేయాలని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలు జారీ చేసి నెల రోజులు పైగా అయినా కనీస చర్యలు తీసుకోకపోవడం లోని ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. గతంలో మంథనిలోని మున్సిపల్ ఈజ్ ప్లాట్ల విషయంలో రాజకీయ నాయకుల ప్రమేయంతో ఎంతో బీద ప్రజల ఇండ్లను పూలగొట్టిన దాఖలాలు ఎన్నో అని మనం గుర్తు చేసుకోవాలి బీదవారిపైన కక్షగట్టి వారికి కన్నీరు మున్నీరు చేసిన కుట్ర దారులు నేడు ఎందుకు ప్రశ్నించరు ప్రతి చిన్న విషయానికి ఒక పట్టణ నాయకుడు ఫిర్యాదు చేస్తే సత్వర చర్యలు తీసుకునే పాలక విభాగం నేడు ఒక సామాన్య వ్యక్తి గట్టు కిషన్ రావు ఇచ్చిన ఫిర్యాదు పైన వచ్చిన జిల్లా అధికారి యొక్క ఆర్డర్ ను ఎందుకు అమలు చేయరు అని ప్రజలు గుసగుసలాడుతున్నారు.జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలుపట్టించుకోని మంథని డివిజన్ పంచాయతీ అధికారులు, గుంజపడుగు గ్రామ పంచాయతీ కార్యదర్శి తీరుపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారి ఆదేశాల కంటే స్థానిక అధికార పార్టీ నాయకుల ఆదేశాలకు భయపడి చర్యలు తీసుకోలేదనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక మంథని మండలం పరిధిలోని గుంజపడుగు గ్రామంలో నిర్మిస్తున్నా ఇల్లు అక్రమమైనది అని గట్టు కిషన్ రావు అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు తగు విచారణ చేపట్టిన జిల్లా పంచాయతీ అధికారి అది అక్రమ కట్టడం అని తేల్చారు. దానిని కూలగొట్టి దానికి సంబంధించిన సమాచారాన్ని తిరిగి తెలియపరచాలని స్పష్టంగా నోటీసు జారీ చేసినా జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలను పట్టించుకునే నాథుడే లేదని ఫిర్యాదుదారుడు గట్టు కిషన్ రావు ఆవేదన వ్యక్తంచేశారు. మంథని అధికార పార్టీకి చెందిన కీలక నేత ఆదేశాలతో అధికారులు చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## గణపతి హెూమం కార్యక్రమంలో పాల్గొన్న మంథని శాసనసభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు



మంథని (ప్రశ్న న్యూస్ )మంగళవారం రోజు ఉదయం మంథని పట్టణములోని రావుల చెరువు కట్ట గణపతి వద్ద నిర్వహిస్తున్న గణపతి ప్రత్యేక పూజ గణపతి హెూమం కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించినారు మంథని రావుల చెరువు కట్ట వీధిలోని హనుమాన్ దేవాలయంలోని వినాయక చవితి సందర్భంగా గణపతి హెూమం చేస్తున్న దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పై ఉండాలని, వారి కోరినారు రావులచెరువు కట్ట హనుమాన్ దేవాలయంలో గణపతి ని దర్శించుకొనీ గణపతి హెూమం చేసినవిఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పై ఉండాలని, అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో క్షేమంగ ఉండాలి అని వారు కోరుకున్నారు వారి వెంట పార్టీ కార్యకర్తలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### -ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస రావు,ఉప్పలపాటి శ్రీకాంత్,మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి శాలవతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందచేసి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి,చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంగాధర్, పోతుల రాజేందర్, చంద్రిక ప్రసాద్ గౌడ్, కాజా, నరేందర్ బల్లా ,నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత ను కలిసిన పెద్దపెల్లి జిల్లా జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్



మంథని( ప్రశ్న న్యూస్) భారత జాగృతి అధ్యక్షురాలు,మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ మర్యాద పూర్వకంగా కలిశారు,హైదరాబాద్లో కవిత ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్లో మహిళా బిల్లును ప్రవేశపెట్టడంలో కీలకపాత్ర పోషించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ కవితకు శుభాకాంక్షలు తెలిపారు.

## మంథని ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానం చేసిన మైత్రి ఆటో యూనియన్ సభ్యులు



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు నిమైత్రి ఆటో యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి వారి పలు సమస్యలు ఎమ్మెల్యేకి తెలియజేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సన్మానం చేసినారు

## మాయమైన బీసీ బంధు.ఆగమైన దళిత బంధు

### మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దర్జీ రాజు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) ప్రభుత్వం అమలుచేసిన బీసీ బంధు మరియు దళిత బందును వెంటనే అమలు చేయాలి.కొల్చారం మండలంలో ఏ ఒక్క గ్రామంలో గ్రామానికి అందని బీసీ బంధు.నియోజక వర్గంలో అన్ని మండలాలకు ఇచ్చినట్లుగా కోల్చారం మండలంలో ఎందువల్ల బీసీ బంధు అమలు చేయడం లేదు.నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థికి కొల్చారం మండల ప్రజలు కనిపించడం లేదా.ఇంతక ముందు ప్రవేశపెట్టిన దలితబందు పథకంలో కూడా ఇదే విధంగా జరిగింది.అన్ని నియోజక వర్గంలో అమలు చేస్తున్న బీసీ బంధు మరియు దళిత బంధును త్వరలో అమలు చేసి అర్హులైన నిరుపేదలకు అందచేయాలని కోల్చారం మండల యువజన కాంగ్రెస్ తరపున డిమాండ్ చేస్తున్నాము అని కొల్చారం మండలం యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దజ్జరాజు డిమాండ్ చేశారు.

## చలో కలక్టరేట్ ముట్టడి జయప్రదం చేయండి.

### యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నర్సమ్మ.

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు..!!

### 9వ రోజుకు చేరిన అంగన్వాడీల నిరవధిక సమ్మె!



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తు 9 రోజులు గడిచినా రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలవకపోవడంతో బుధవారం ఛలో కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నట్లు. అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సమ్మ తెలిపారు. మంగళవారం నర్సాపూర్ లో నిర్వహిస్తున్న సమ్మెలో ఆమె మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ముట్టడికి జిల్లాలోని అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్నపూర్ణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, ఉద్యోగులు నాగరాణి, మంజుల, వరలక్ష్మి, రాజేశ్వరి, మమత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడి పూజలో ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ప్రశాంతి హిల్స్ మధుర నగర్ లలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాయిబాబాతో కలిసి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్, గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నం రాజు, మంత్రిప్రగాఢ సత్యనారాయణ, రమేష్ గౌడ్,జగదీష్,మల్లేష్, వినోద్,రాజు,నారాయణ, గోవింద్,శ్యామ్ లెట్ శ్రీనివాస్, నవాజ్,సుధీర్ సతీష్,ఖాదర్, అనిల్, మహేందర్, ఫయాజ్, విజయలక్ష్మి,సుగుణ, బాలమణి,అరుణ,కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ తో కలిసి పోలింగ్ కేంద్రాల సందర్శన..!!

**అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి**

**ఎలక్టోల్ పరిశీలకులు, డాక్టర్ క్రిస్టినా జెడ్.చోంగ్తు**






మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించాలి అని జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు (ఎలక్ట్రోరల్ అబ్జర్వర్ ) రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి , డాక్టర్ క్రిస్టినా జెడ్.చోంగ్తు అన్నారు.నర్సాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని రెడ్డి పల్లి ఉన్నత పాఠశాల , మెదక్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని దాయారం పోలింగ్ కేంద్రాలను సందర్శించారు . అనంతరం మంగళవారం మెదక్ కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో ఎస్ ఎస్ ఆర్ -2 స్వీప్ కార్యక్రమాలలో భాగంగా కొత్త ఓటర్ల నమోదు , జెండర్ రేషియో, పిడబ్ల్యుడి ఓటర్ నమోదు పై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధ్యక్షతన జరిగిన సమీక్ష లో ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారులు బిఎల్వోలు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్నారు. ఎలక్ట్రోల్ పరిశీలకులు డాక్టర్ క్రిస్టినా జెడ్.చోంగ్తు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ఓటర్ నమోదు కోసం వచ్చిన దరఖాస్తులు అన్ని వెంటనే ఆన్లైన్ చేయాలన్నారు. జాబితా రూపకల్పనలో అన్ని రాజకీయ పార్టీల నాయకుల సహకారం తీసుకొని తప్పులు లేని జాబితా రూపొందించాలని ఎన్నికల అధికారులకు సూచించారు. ఓటరు జాబితా రూపొందించే సమయంలో తప్పులు లేకుండా ఒకటికి రెండు సార్లు సరిచూసుకొని తప్పులు లేని జాబుతా రూపొందించడానికి బిఎల్వోలు సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు రిటర్నింగ్ అధికారులు కృషి చేయాలన్నారు. ఇప్పటివరకు ప్రత్యేక శిబిరాలు ద్వారా నూతన ఓటరు నమోదు కోసం ఫారం 6 ద్వారావచ్చినదరఖాస్తులు ,సవరణల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే జాబితా లో ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు.జిల్లాలో. 18-19 వయసుగల కొత్త ఓటర్ల తమ పేర్లు జాబితాలో ఉన్నాయో, లేవో, ఓటర్ హెల్ప్లైన్ ఆన్లైన్ ద్వారా యువతరం తమ ఓట్లను పరిశీలించుకునేలా , ఈ ఆర్ వో లు, ఏ ఈ ఆర్ వో లు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. జెండర్ రేషియో ప్రకారం మహిళా ఓటర్ల నమోదు జరిగిందో లేదో చూడాలన్నారు. జెండర్ రేషయో లో,పిడబ్ల్యుడి ఓటర్లు కు ప్రాధాన్యం ఇవ్వాలని, అన్నారు. ప్రత్యేక శిబిరాలు, ఇతరాత్ర కార్యక్రమాల సందర్భంగా నేరుగా వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో అప్ లోడ్ చేసి, క్షేత్రస్థాయి పరిశీలనను వెంట, వెంట పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు ఎండి నయీమ్ ఐ ఎన్ సి , ఎండి గౌస్ ఖురేషీ. టిఆర్ఎస్, ఎండి అఫ్జల్ టిడిపి ,ఏ మల్లేశం సిపిఐ (ఎం), గడ్డం శ్రీనివాస్ బిజెపి, ఇస్రత్ అలీ ఏఐఎంఐఎం , ఖలీక్ సిపిఐ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల పై అధికారులతో ప్రభుత్వ విప్ గాంధీ సమీక్ష



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) చెరువుల సుందరికరణ, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై మంగళవారం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కార్యలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,ఇరిగేషన్ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అసంపూర్తిగా మిగిలిపోయిన చెరువుల సుందరికరణ పనులలో వేగం పెంచాలని, మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, ఆయన అన్నారు.సుందరికరణ పనులలో అలసత్వం ప్రదర్శించారాదని కోరారు.చెరువుల చుట్టూ పక్కల కాలనీ వాసులు ఇబ్బంది పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మురుగు నీరు కలిసే చోట కాలనీ ల ఇన్ లెట్, ఔట్ లెట్ సక్రమంగా ఉండేలా చూడలని చెరువులలో డ్రైనేజి కలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డోయెన్స్ కాలనీ,సాయి వైభవ్ కాలనీ, అపర్ణ కౌంటీ,వంటి కాలనీల డ్రైనేజి సమస్య పరిష్కారం అయ్యేలా చూడలని , చెరువులో మురుగు నీరు కలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు,సలహాలు పాటించాలని తెలిపారు.ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం తలపించేలా చెరువుల సుందరీకరణ పనులు చేపట్టాలని,మిగిలి ఉన్న పనులకు వ్యయ ప్రణాళికలు సిద్ధం చేసి, చెరువులలో గుర్రపు డెక్క తొలగించేలా చర్యలు తీసుకోవాలని,మురుగు నీరు చెరువులో చేరకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.2014 కు ముందు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడక ముందు ఈ ప్రాంతములో పెద్ద ఎత్తున చెరువుల పునరుద్ధరణ పూడిక తీత పనులను చేపట్టలేదని 2014 తర్వాత తెలంగాణ ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా చిన్న నీటి వనరులైన చెరువులను పునరుద్ధరించి, పూడిక తీత పనులను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు.శేరిలింగంపల్లి నియోజక వర్గంలో మొత్తం 63 చెరువులను స్వంత నిధులతో దత్తత తీసుకొని చెరువులను అభివృద్ధి చేయడం జరిగిందని, పటేల్ చెరువు, గంగారాం పెద్ద చెరువు అభివృద్ధి పనులు తుది దశలో ఉన్నాయని గాంధీ పేర్కొన్నారు.మీది కుంట చెరువు అభివృద్ధి పనుల కొరకు రూ.35 లక్షలు అందచేయడం జరిగిందన్నారు. రేగుల కుంట చెరువు అభివృద్ధి పనులు కొరకు రూ.50 లక్షల అందచేయడం జరిగిందని, మల్లయ్య కుంట చెరువు అభివృద్ధి పనుల కొరకు రూ.10 లక్షల నిధులు,భక్షి కుంట చెరువు అభివృద్ధి పనుల కొరకు రూ.10 లక్షలు నిధులు మంజూరు చేసినట్టు చెప్పారు.చెరువు నుంచి మురుగు నీటి మళ్లించి,చెరువు కట్ట ఆధునీకరణ,తూముల మరమత్తు పనులు,ఫెన్సింగ్ సుందరీకరణ పనులు పూర్తి చేసినట్టు చెప్పారు. పూడిక తీసి,పూడికను వినియోగించాలన్నారు.చెరువు కాలువ పునరుద్ధరణ చెరువు గొలుసులో భాగం కట్ట అలుగు మరమత్తు వంటి పనులు చేయడం చేశామని తెలిపారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ ఆనంద్, డిఈఈ నళిని,ఏఈ నాగరాజు, ఏఈ పావని,చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, డోయెన్స్ కాలనీ,సాయి వైభవ్ , అపర్ణ కౌంటీ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు .

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం

**- ఎన్నో ఏళ్ల కలను సాకారం చేసిన నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం**

**- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,టపాకాయలు కాల్చి,స్వీట్స్ పంచిన బిజెపి మహిళా నాయకులు, కార్యకర్తలు**

**- మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం తెలిపిన మోదీ కి ధన్యవాదాలు**

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్**





శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) నూతన పార్లమెంట్ భవనంలో మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, మహిళా నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు.అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్ర రావు, మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి , కాంటెస్టెడ్ కార్పొరేటర్ సింధురెడ్డి,రాధాకృష్ణ యాదవ్ , మహిళా మోర్చ అసెంబ్లీ కన్వీనర్ పద్మ,జిల్లా నాయకురాలు వరలక్ష్మి,వినితా సింగ్,డివిజన్ ప్రెసిడెంట్ అరుణ,కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,టపాకాయలు కాల్చి,స్వీట్స్ పంచి మహిళలకు అభినందనలు తెలియజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు 33 శాతం సీట్లు కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందటం మనమందరం గర్వించదగ్గ విషయమన్నారు. 1996లో మొదటగా మహిళా రిజర్వేషన్ బిల్లును అటల్ జీ హయాంలో చాలాసార్లు పెట్టారని,కానీ అప్పట్లో సరైన బలం లేక ఆమోదం కాలేదని,ఇప్పుడు మోదీ హయాంలో (నారీ శక్తి వందన) పేరుతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్త్రీలకు హక్కులు కల్పించే బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం , మన స్త్రీలను మనం గౌరవించినట్లుగా భావించాలన్నారు.ఈ బిల్లు ద్వారా అన్ని వర్గాల మహిళలకు ప్రాధాన్యత కలుగుతుంది.ఒక రాష్ట్ర అసెంబ్లీలో 100 సీట్లు ఉంటే, 33 మహిళలకు రిజర్వ్ చేస్తే, ఆ 33లో 11 ఎస్సీ,ఎస్టీ వర్గాల మహిళలకు ఇవ్వబడతాయన్నారు. మహిళల కోసం,వారి అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలోమేరీ, విజయలక్ష్మి, పార్వతి,సుజాత,సీనియర్ నాయకులు వినోద్ రావు, చంద్రశేఖర్ యాదవ్, అనిల్ కుమార్ యాదవ్ ,రాజేష్ గౌడ్ ,అర్జున్, యాదగిరి ,శ్రీశైలం, నరసింహ ,శివ, ఉపేంద్ర, శ్రీనివాస్ ,నందగోపాల్, సాగర్, రాజు,దేవేందర్,రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు,

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



చర్లపల్లి (ప్రశ్న న్యూస్)భాగ్య నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి చర్లపల్లి చెరువులో జరిగే నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారికి ప్రత్యేక స్టేజ్ కావాలని కోరడంతో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.నిమజ్జనానికి వచ్చే కమిటీ సభ్యులకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని,పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఏఈ స్వరూప,ఉత్సవ కమిటీ సభ్యులు,డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సీఫెల్ కాలనీ వినాయక మండపాన్ని సందర్శించిన ఎం. రాంచందర్ రావు



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)సీఫెల్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సీఫెల్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ప్రముఖ హైకోర్ట్ న్యాయవాది, మాజీ ఎం.ఎల్.సీ, బీ.జే.పీ. సీనియర్ నాయకులూ ఎం. రాంచందర్ రావ్ సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఆర్కెస్ట్రా కార్యక్రమంలో పాల్గొన్న గాయని గాయకులను అభినందించారు. పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించిన కాలనీ సంక్షేమ సంఘాన్ని రాంచందర్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సుభాష్, కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## 12 వ రోజు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ఉచిత కంటి పరీక్షల శిబిరం

**- ఆర్థికంగా వెనుకబడిన వారిని అన్ని విధాలుగా ఆదుకోవడమే సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ప్రత్యేకత**

**- ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్**

**- వృద్ధులు,వికలాంగులకు, విద్యార్థులకు, సందయ్య మెమోరియల్ ట్రస్ట్ పెద్దపీట**

**- ట్రస్ట్ సెక్రటరీ రవి కుమార్ యాదవ్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవడమే ఏకైక లక్ష్యమని సందయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ అన్నారు. మంగళవారం ఆల్విన్ కాలనీ డివిజన్ జన్మభూమి కాలనీ గ్రౌండ్, కమలమ్మ బస్తి,శివమ్మ బస్తీ, దత్తాత్రేయ కాలనీ, అంబేద్కర్ నగర్ కాలనీవాసుల సౌలభ్యం కోసం సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్,ట్రస్ట్ సెక్రెటరీ రవికుమార్ యాదవ్ ల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ప్రారంభించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకొని వారికి నాణ్యమైన విద్య,వైద్యం అందించడానికి తమ వంతు బాధ్యతగా ట్రస్ట్ స్థాపించి అనేక సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. కాలనీవాసులు,బస్తీ వాసులు మా సేవలు సద్వినియోగం చేసుకోని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు.ట్రస్ట్ తరపు నుండి రాష్ట్రంలో అనేకమంది నిరుపేదలు, అభాగ్యులకు,సేవలందిస్తున్నామన్నారు.ఇకనైనా ప్రభుత్వం విద్యా, వైద్య పై దృష్టి సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నరసింహచారి, వెంకటస్వామి రెడ్డి,నర్సింగ్ యాదవ్,కుమార్ యాదవ్,ఆంజనేయులు యాదవ్,కృష్ణ గౌడ్, సందీప్ గౌడ్,ఎత్తరి రమేష్,రవీందర్ రెడ్డి, సాయిరాం,సుంకయ్య, రాయల్ కిరణమ్మ సైదమ్మ , అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఉదారత చాటిన జెడ్పీ చైర్మన్ పుట్ట మధు

**స్పర్ష్ హాస్పైస్‌కు రూ.50వేల విరాళం**

**నిర్వాహకులకు అభినందనల జల్లులు**



మంథని( ప్రశ్న న్యూస్ )పేదోడికి ఆనారోగ్యం చేస్తే మంచి వైద్యం అందించాలనిఆరాటపడే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మరో అడుగు ముందుకు వేసి తన ఉదారత ను చాటుకున్నారు.ఆనాడు ఎమ్మెల్యేగా ఈనాడు జెడ్పీ చైర్మన్‌గా నియోజకవర్గంలోని ఆర్థికస్థోమతలేని పేదలకు ఆస్పత్రుల విషయంలో అనేక విధాలుగా సాయం అందించిన జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ తాజాగా ఓ ఆస్పత్రికి ఏకంగా రూ.50వేలు విరాళంగా అందజేశారు.హైదరాబాద్‌లోని స్పర్ష్ హస్పైస్ ఆస్పత్రిలో మల్హర్ మండలం కొయ్యూర్‌కు చెందిన ఎర్రం కిషన్‌రాజు అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా ఆయనను జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శించారు. కిషన్‌రాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అయితే ఈ క్రమంలో ఆస్పత్రి రోటరీ క్లబ్ ఆఫ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నడుస్తుందని వివరించారు. పూర్తివివరాలు తెలుసుకున్న ఆయన అవసాన దశలో ఉన్నపేదలను కంటికి రెప్పలా చూసుకుంటూ మంచి వైద్యం అందిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- రాగిడి లక్ష్మారెడ్డి**



కాప్రా (ప్రశ్న న్యూస్) జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఏఎస్ రావునగర్ డివిజన్ టిఎస్ఐఐసి కాలనీలోని కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయం అభివృద్ధి కోసం లక్ష్మా రెడ్డి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు రూ. లక్ష చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల బాధ్యత కీలకమని గుర్తు చేశారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్నానని చెప్పారు. భవిష్యత్తులో కూడా ప్రెస్ క్లబ్ కు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి. రాఘవరెడ్డి కొత్త అంజిరెడ్డి, పత్తి కుమార్, సందీప్ గౌడ్, నరసింహారెడ్డి జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధులు మోతే వెంకటరెడ్డి, కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

ప్రజాప్రశ్న



# ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రి కి చేర్చి

## మానవత్వం చాటిన కుండ భానుచందర్



మేడ్చల్ (ప్రజా ప్రశ్న) గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని అయోధ్య చౌరస్తా లో ఎక్సెల్ బైక్ ను డికొట్టిన టిప్పర్ లారీ, ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయలై పడి ఉండడంతో అట్టుగా వెళ్తున్న గుండ్లపోచంపల్లి మున్సిపల్ 5వ వార్డు యువనాయకుడు కుండ భానుచందర్ మానవతా దృక్పధంతో స్పందించి అంబులెన్స్, మరియు పోలీస్ వారికి సమాచారం అందించినట్లు ఆయన తెలిపారు, గాయపడిన వారు మేడ్చల్ లోని ఒక గోదాం లో పని ముగించుకుని, మళ్ళీ దూలపల్లి లో గల మరొక్క గోదాం దగ్గరికి వెళ్తుండ గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని అయోధ్య చౌరస్తా దగ్గర ఈ ఘటన జరిగిందని కుండ భానుచందర్ అన్నారు, ఈ సందర్భంగా భానుచందర్ మాట్లాడుతూ నిత్యం మనం ఎన్నో ఆక్సిడెంట్లు మన కండ్ల ముందు చూస్తూ ఉంటాం, ఉరుకుల పరుగుల జీవితాలో ఎవరు ఎవరిని పట్టించుకోము, కాని ప్రతిఒక్కరు మానవతా దృక్పధంతో స్పందించి వారికి సహాయం చేయాలని కుండ భానుచందర్ అన్నారు, అలా చేయడంతో ఒకరి ప్రాణం కాపాడిన వారిమి అవుతామని కుండ భానుచందర్ అన్నారు, చాలా మంది వీడియోలు ఫోటోలు, తీస్తారే తప్ప, అంబులెన్స్, పోలీస్ వారికి సమాచారం ఇవ్వరు, భయపడకుండా సమాచారం అందించి , దగ్గర్లోని హాస్పిటల్ లో చేర్పించాలని కూడ ఆయన తెలపడం జరిగింది.



## నేరస్తులు శిక్షల నుండి తప్పించుకొలేరనే భావన కలిగించాలి



జగిత్యాల (ప్రశ్న న్యూస్)ఈ ఏడాది న్యాయస్థానంలో హత్యలకు సంబంధించిన 10 కేసుల్లో 16 మందకి జీవిత ఖైదు పడేలా ప్రత్యేక చర్యలు తీసుకున్న జగిత్యాల జిల్లా ఎస్పీ ని, అధికారులను అభినందించిన డిజిపి. రాష్ట్రంలో క్రైమ్, ఫంక్షనల్ వర్టికల్స్, సైబర్ క్రైమ్ లపై పోలీస్ కమీషనర్లు, ఎస్.పి. లతో డిజిపి అంజనీ కుమార్ అన్నారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి అంజని కుమార్ మాట్లాడుతూ పెండింగ్ కేసులు, క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్, ఎస్సీ ఎస్టీ ,గ్రేవ్ కేసులపై పోలీస్ అధికారులు తీసుకొన్న ప్రత్యేక చోరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించారని అన్నారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్షల నుండి తప్పించుకొలేరనే భావన నేరస్తులు కలిగించాలని సూచించారు. ఈ సంవత్సరం రాష్ట్రంలోని వివిధ న్యాయస్థానలో 135 కేసుల్లో జీవిత ఖైదులు విధించడం జరిగిందని తెలిపారు. గడిచిన 2022 సంవత్సరంలో జగిత్యాల జిల్లాలో హత్యలకు సంబంధించి ఒకే జీవిత ఖైదు విధించగా 2023 సంవత్సరం జిల్లా పోలీసులు తీసుకున్న ప్రత్యేక చర్యల వల్ల హత్యలకు సంబంధించి 10 కేసుల్లో 16 మందికి జీవిత ఖైదీ పడేలా కృషి చేసిన జిల్లా ఎస్పీ ని, పోలీస్ అధికారులను, సిబ్బందిని డిజిపి అభినందించడం తో పాటు ఇదే స్ఫూర్తితో భవిష్యత్తు లో పని చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్, అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, డీఎస్పీ లు వెంకటస్వామి, రవీంద్ర కుమార్, రవీంద్ర రెడ్డి, సీసీఎస్, డీ సీఆర్బీ, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ లు వెంకటేశ్వర్లు, రాజారెడ్డి, రఫీక్ ఖాన్, సి ఐ రమణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

# నారీ శక్తి వంద న బిల్లు తీసుకురావడం హార్షనీయం

## మాజీ మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణ్



జగిత్యాల (ప్రశ్న న్యూస్) మహిళలకు చట్ట సభల్లో 33% రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్ర కేబినెట్ ఆమోదించడం, అలాగే కొత్త పార్లమెంట్ భవనంలో మొట్టమొదటి బిల్లు నారీ శక్తి వంద మహిళా కోట రిజర్వేషన్ బిల్లు తీసుకురావడం చారిత్రాత్మక నిర్ణయం.భారత దేశ మహిళల తరుపున , మరీ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర మహిళల తరుపున నరేంద్ర మోడీ కి , కేంద్ర మంత్రి వర్గానికి, భారతీయ జనతా పార్టీకి హృదయ పూర్వక కృతజ్ఞతలు. కచ్చితంగా పార్లమెంట్ ఉభయ సభల్లో కూడా మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందుతుందని ఆశిస్తున్నాం.మహిళా రిజర్వేషన్ బిల్లు ను గతంలో కూడా మొదట పార్లమెంట్ లో ప్రవేశ పెట్టింది ఎన్ డి ఏ ప్రభుత్వమే. వరుసగా 4 సార్లు ప్రవేశ్ పెట్టింది బిజెపి నే. త్వరలో బిల్లు అమలు చేసేది బిజెపి ప్రభుత్వమే.గత పది సంవత్సరాలుగా బీజేపీ పార్టీ కమిటీల్లో ను 33% రిజర్వేషన్ ను అమలు చేసి తన చిత్తశుద్ధి నీ చాటింది.ఆర్థిక, విదేశీ వ్యవహారాల, రక్షణ లాంటి కీలక శాఖ లను సైతం మహిళల కు కేటాయించింది.భారత రాష్ట్రపతి గా మహిళను గౌరవాన్ని ఇస్తూ,12 మందిని కేంద్ర మంత్రులు గా , 8 మందిని గవర్నర్ లు గా , నలుగురు మహిళలను ముఖ్య మంత్రులుగా చేసిన ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం.దేశ చరిత్ర లో తొలి సారి పార మిలటరీ దళాల్లో సైతం మహిళలకు చోటు నిచ్చిన ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం.పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లు పత్రాలు చింపి పారేసిన పార్టీ లతో అంట కాగుతూ , సొంత పార్టీ లో ఏ ఒక్క కమిటీ లో మహిళల కు స్థానం ఇవ్వని బి ఆర్ ఎస్ పార్టీ అసలు రంగు ఉబయ సభల్లో బిల్లు కు మధ్ధతు ఇచ్చేటప్పుడు బయట పడ్డది.కేవలం మహిళల ఓట్ల కోసం ఎజెండా పెట్టే ఐ ఎన్ డి ఐ కూటమి నిజంగా మహిళల కు సమ న్యాయం పట్ల చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ లో ప్రవేశ పెట్టబోయ్ బిల్లు కు బేషరతుగా మద్దతు ఇవ్వాలి అని భోగ.శ్రావణి డిమాండ్ చేశారు.

# పల్లె దవాఖాన ఏర్పాటు కోసం స్థల పరిశీలన



జగిత్యాల (ప్రశ్న న్యూస్) జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో పల్లె దావాఖాన ఏర్పాటు కోసం గ్రామ నాయకులతో కలిసి స్థల పరిశీలన చేసిన జగిత్యాల శాసనసభ్యుడు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం కోసం సీఎం కేసీఆర్ నాయకత్వంలో బస్తి దవాఖాన, పల్లె దవాఖాన లను ఏర్పాటు చేయటం ద్వారా ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు వారి ఇంటి వద్దకే అందించే ప్రయత్నం చేస్తుంది అని, దవాఖాన ల ఏర్పాటు తో పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం తోపాటుగా ఆర్థిక భారం కూడా తగ్గుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యం వ్యవసాయం విద్యుత్ ఐటి రంగాల్లో దేశంలోనే అగ్ర బాగాన తెలంగాణ ఉందని అన్నారు.గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి మల్లారెడ్డి





బోడుప్పల్ (ప్రశ్న న్యూస్) బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని 11,8,19, 12,14,28 డివిజన్లలో 2కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు (సీసీ రోడ్డు, బీటీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ) శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతం చేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి మాట్లాడుతూ బోడుప్పల్ పరిధిలోని అభివృద్ధి లక్ష్యంగా టిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందన్నారు ప్రజా సమస్యలను తీర్చడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మేయర్ బుచ్చి రెడ్డి రెడ్డి,కార్పొరేటర్లు,కో అప్షన్ సభ్యులు, కార్పొరేషన్ తదితరులు పాల్గొన్నారు.

# దేవతలగుట్టపై వినాయక నవరాత్రి వేడుకలు



భడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) వినాయక చవితి సందర్భంగా ఈరోజు (సోమవారం) ఉదయం 11గంటలకి బాలాపూర్ గ్రామ పరిధిలోని దేవతల గుట్టపై వెలసిన స్వయంభూ శ్రీ హనుమాన్ దేవాలయంలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలతో గణేష్ నవరాత్రి వేడుకలను ప్రారంభిచారని దేవాలయ ధర్మకర్త మంధాడి శివారెడ్డి తెలిపారు. అట్టహాసంగా ప్రారంభమైన గణేశ్ పూజా కార్యక్రమాలలో ఆధిక సంఖ్యలో పాల్గోన్న భక్తులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. ఈ వేడుకలలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వినాయకునికి ప్రతేక పూజలను నిర్వహించబడతాయని, అలాగే భజన కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్ల తెలిపారు. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని విఘ్నాధిపతి అయిన విఘ్నేశ్వరుని పూజలో పాల్గోని తీర్థ ప్రసాధాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కావాలని శివారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ఇంద్రమని దూబే,మధుకర్ రెడ్డి, సాకేత్, వినీత్, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

# అంగన్వాడీ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

## బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ తేజావత్ అభినాయక్



చిన్నగూడూరు( ప్రశ్న న్యూస్) అంగన్వాడీ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలుచేసి వారి సమస్యలను పరిష్కరించాలని బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ తేజావత్ అభినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ చిన్నగూడూరు మండలకేంద్రంలో అంగన్వాడీ కార్మికుల సమ్మె తొమ్మిదవ రోజుకు చేరిన సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పాల్గోని దీక్షకు తమ సంఘీభావం, పూర్తి మద్దతును తెలిపారు. ఈసందర్భంగా తేజావత్ అభినాయక్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

గత ఎన్నికల ముందు బిఆరెస్ ప్రభుత్వం తెలంగాణ లొ మళ్ళీ అధికారంలొకి వస్తే గ్రామపంచాయతీ సిబ్బంది, కాంట్రాక్టు, ఔట్సోరిసింగ్, అంగన్వాడీ ఉద్యోగులను ఒక్క సంతకంతో పర్మినెంట్ చేస్తామని ప్రగల్బాలు పలికి నేడు అదే కేసీఆర్ హామీలను అమలుచేయకుండ రోడ్డున పడేసే ప్రయత్నం చేస్తున్నడని. కేసీఆర్ మెడలు వంచి హక్కులను సాధించేవరకు ఆగేది లేదని తెలిపారు. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అంగన్వాడీ కార్మికుల సమ్మెకు మద్దత్తు తెలిపారని తాము అధికారంలొకి వస్తే మొదటి సంతకంతోనే అన్ని రంగాల్లో వివిధ హెూదాల్లో పనిచేసే కార్మికులందరిని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన కేసీఆర్ దొరల పాలనను గద్దెదించి సమిష్టిగా బహుజన రాజ్యం తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలొ బిఎస్పీ జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరశురాములు, ,బిఎస్పీ జిల్లా ఇసి మెంబర్ ఎడ్ల శ్రీను, బిఎస్పీ మరిపెడ, చిన్నగూడూరు మండలాల అధ్యక్షులు జినక కృష్ణమూర్తి,డెంకెల నవీన్ గౌడ్,అంగన్వాడీ ల యూనియన్ మండల అధ్యక్షులు బి సులోచన, ఎం జ్యోతి, ఏ వెంకటరత్నం, జి వరలక్ష్మి, ఎండి పర్వీన్, పి కవిత బి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# వీణస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు



సుల్తాన్ బజార్ (ప్రశ్న న్యూస్) వినాయక చవితి వచ్చిందంటేనే పిల్లలే కాక పెద్దల్లోను ఉత్సాహం ఉరకలేస్తుంది. గత 1976 ప్రారంభించిన వినాయక నవరాత్రులు గత 47 సంవత్సరాలుగా బడీచౌడీ ప్రాంతంలోని కృపారాంబాగ్ వీధిలో వీనస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రులను వైభవోపేతంగా జరుపుచున్నమని శాంత్ కుమార్ తెలిపారు. ప్రతి సంవత్సరం విభిన్న భంగిమలలో ఉన్న విగ్రహలను ప్రతిష్టించడంతో ఆభాలగోపాలం రెట్టించిన ఉత్సాహంతో గణపతి పూజాధికాలలో భక్తి శ్రద్దలతో పాల్గోంటున్నారని తెలిపారు. వినాయక మండపం సమీపంలో అత్యంత మహిమాన్వితమైన ధనలక్ష్మి మైసమ్మ ఆలయం ఉండడంతో వినాయక మండపానికి భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని, ప్రతి సంవత్సరం నవరాత్రులలో భాగంగా మండపం దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని తెలిపారు. పదకొండు రోజుల పాటు భక్తుల పూజలందుకునే వినాయక విగ్రహన్ని ప్రత్యేకంగా సోలాపూర్ నుండి తెప్పిస్తామని, దీంతో విగ్రహం ఎంతో ఆకర్షనీయంగా ఉంటుందని తెలిపారు. ప్రతి రోజు రెండు సార్లు పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని, సాయంత్రం 7-30 నిమిషాలకు మహ హరతీ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాధాల వితరణ ఉంటుందని తెలిపారు. ప్రతి రోజు రాత్రి 11 గంటల వరకు మండపంలో వినాయక స్వామి దర్శనానికి భక్తులను అనుమతిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలలో అసోసియేషన్ సభ్యులు వేదేశ్, అంబాధాస్, రాజు, అభి, అరుణ్, శివ, చిద్విలాస్, సంజయ్, కులకర్ణి, శర్మాజీ, మురళి (లడ్డు), అశ్విన్,రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో క్షయ రోగులకు చేయుత నిచ్చేందుకు ముందుకు రావాలి





నవాబ్ పేట(ప్రశ్న న్యూస్) క్షయ రోగులకు మందులతో పాటు మంచి బలమైన పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో అవసరముందని మహబుబ్ నగర్ జిల్లా క్షయ విభాగం ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మహ్మద్ రఫీ అన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్. క్రిష్ణ ఆదేశాను సారం ఆయుష్మాన్ భవ హెల్త్ మేళ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు వైద్యాధికారుల పర్యవేక్షణలో రోజున మీ సబ్ సెంటర్లలో క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డాక్టర్ రఫీక్ తెలిపారు. అలాగే సబ్ సెంటర్ల పరిధిలో ఉన్న క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహర కిట్లను అందించేందుకు ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించి వారి ద్వారా రేషన్ సరుకులను సర్పంచ్ లేదా ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా అందచేయాలని పిలుపునిచ్చారు. ఆయుష్మాన్ భావ కార్యక్రమంలో 15 రోజుల కార్యాచరణను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా నవాబ్ పేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో నలుగురు రోగులకు నిత్యావసర సరకులను అందించారు. ఈ కార్యక్రమంలో నవాబ్ పేట్ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్. విజయలక్ష్మి, కన్సల్టెంట్ డాక్టర్ మహేష్, టీబీ నోడల్ పర్సన్. శ్రీనివాస్, కోఆర్డినేటర్ గోపాల క్రిష్ణ, ఎస్టీఎస్. రాజు, ఎస్.టి.ఎల్.ఎస్. బాల్ రాజ్, పార్మసిస్ట్. రాఘవేంద్ర తో పాటు ఎన్.టి.ఈ.పి సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గోన్నారు.

# సీఫెల్ కాలనీలో గణంగా వినాయక చవితి ఉత్సవాలు



మల్కాజిగిరి(ప్రశ్న న్యూస్) వినాయక చవితి సందర్భంగా సీఫెల్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించారు. వినాయక చవితి పర్వదినాన కాలనీ వాసులందరు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పూజల అనంతరం కుమారి సాన్వి రెడ్డి కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. అనతరం కాలనీ చిన్నారులు భక్తిగీత ఆలాపనతో పాటు పలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుభాష్, కార్యవర్గ సభ్యులు మరియు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబుపై కక్షతోనే అక్రమ కేసు.

- చంద్రబాబు పై పెట్టిన కేసులో ఎటువంటి అవినీతి లేదు.
- చంద్రబాబు అవినీతి మచ్చ లేకుండా బయటికి రావడం ఖాయం.
- పూజలు చేయడానికి గుడికి వెళ్తున్న టీడీపీ నాయకులను అరెస్ట్ చేయడం అన్యాయం.
- బీద రవిచంద్ర యాదవ్, అబ్దుల్ అజీజ్.



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మంగళవారం నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కప్పిర శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీద రవిచంద్ర యాదవ్ మాట్లాడుతూ.వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై పెట్టిన కేసు సరైనది కాదని, ఆయన తెలుగువారికి ప్రపంచ ఖ్యాతిని తెచ్చి పెట్టారని అందుకే ప్రపంచ వ్యాప్తంగా ఆయన అరెస్టు పట్ల నిరసన జ్వాలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయని అన్నారు.చంద్రబాబుపై సాధింపు ధోరణి మంచిది కాదని, అరెస్టు చేసి పది రోజులైనా నేటికీ ఎటువంటి ఆధారాలు చూపించలేకపోయారని, ఏ విధంగానైనా మనీ లాండరింగ్ జరిగిందా. అంటే లేదనే సమాధానం వస్తోందని అన్నారు.చంద్రబాబుకు తెలిసే అన్నీ జరిగాయంటున్నారు కానీ, సాక్ష్యాలు చూపమంటే మాత్రం బేలముఖం వేస్తున్నారని, రాష్ట్రంలో ఉన్న 42 స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ లను విజిట్ చేసి వాటి ద్వారా ట్రైనింగ్ జరిగిందా లేదా తెలుసుకోమంటే ఒక్క అధికారి, ఒక్క వైసీపీ నాయకుడు కూడా పట్టించుకోవడంలేదని అన్నారు.సీమెన్స్ కంపెనీ, డిజైన్ టెక్ ఖర్చు పెట్టిన ప్రతి పైసా యువత శిక్షణకే వినియోగించబడిందని, ఆంధ్ర రాష్ట్ర యువత అభివృద్ధికి చంద్రబాబు పాటుపడ్డారని, వారికి అండగా నిలవాలని ఆయన చేసిన ప్రయత్నానికి అన్యాయంగా ఎటువంటి అవినీతి లేనిదాంట్లో అవినీతిపరుడిగా చిత్రించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.జగన్ అవినీతి పరుడు కాబట్టి చంద్రబాబునాయుడును కూడా అవినీతిపరుడిగా చూపించాలనే దుర్బుద్ధి తప్ప మరొకటి కాదాని, కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటికి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.చంద్రబాబు అక్రమ కేసు పై క్వాష్ పిటిషన్ బెల్ పిటీషన్ వేసి ఉన్నామని తీర్పు కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్నామని ధర్మం గెలుస్తుందని, చంద్రబాబు స్వచ్ఛంగా బయటకు వస్తారన్న నమ్మకం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు కోసం దేవాలయాల్లో పూజలు చేయడానికి వెళుతున్న వారిని అరెస్టులు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. పండుగ రోజున దేవుడికి మొక్కుకోవడానికి కూడా వీల్లేకుండా చేయడం అప్రజాస్వామ్యమని, ఇది మంచి పద్ధతి కాదని ఇటువంటి అరాచకాలకు వెంటనే స్వస్తి పలకాలని అన్నారు.వారితోపాటు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ, పాసిం సునీల్ కుమార్, తలపాక రమేష్ రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మామిడాల మధు, నెల్లూరు నగర పార్టీ పరిశీలకులు షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు

# మట్టి విగ్రహాల పంపిణీ



ఓయూ (ప్రశ్న న్యూస్) పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను ప్రతి ఒక్కరూ పూజించాలని ఓయూ రీసెర్చ్ స్కాలర్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరమల్ల రామ్ నర్సింహా గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఓయూ లోని ఆర్ట్స్ కళాశాల వద్ద కెహెచ్ఆర్ యువసేన, బీఆర్ఎస్ నాయకులు కొప్పుల హరీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీరమల్ల రామ్ నర్సింహా గౌడ్ హాజరై విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ్ నర్సింహా గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వినాయక చవితి పండగ సందర్భంగా తమ వంతుగా సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి వ్యక్తి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిపల పల్లి మహేష్, గట్టి వంశికృష్ణ, పెద్దపురం సాయి కిరణ్, భూక్యా రాజు, రవినుతాల సాయి కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

# అంతిమంగాగెలిచేది న్యాయమే..

- కక్ష సాధింపుతో చంద్రబాబు అరెస్టు
- మాజీ మంత్రి పొంగూరు నారాయణ,
- చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి.
- చంద్రబాబుది అక్రమ అరెస్టు అన్నది జగమెరిగిన సత్యం.
- అధర్మానిది తాత్కాలిక విజయం అంతిమంగా ధర్మమే గెలుస్తుంది.
- టీడీపీ నేతలు.



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)చంద్రబాబు నాయుడిని రాజకీయ కక్షతోనే అరెస్ట్ చేశారని మాజీ మంత్రి పొంగూరు నారాయణ, అన్నారు.ప్రతిపక్షాలను అణచివేయాలను కోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. నారా చంద్రబాబు నాయుడు జైలు నుండి కడిగిన ముత్యంలా విడుదల కావాలని నెల్లూరు నగరంలోని మంగళవారం రంగనాయకుల పేటలో తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానంలో తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు అందరితో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిజాయితీగా బయటకు వస్తారని ప్రత్యేక పూజలు మాజీ మంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టిడిపి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ, ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయని అన్నారు. ఈరోజు కోర్టులో వేసిన పిటీషన్ల విషయంలో చంద్రబాబు కు న్యాయం జరగాలని రంగనాథ స్వామి దేవాలయంలో కోరుకున్నట్లుగా ఆయన తెలిపారు. చంద్రబాబు కడిగిన ముత్యం లా బయటకు వస్తారని ఆశిస్తున్నామని, దాని కోసం ప్రతి ఒక్కరూ ప్రార్ధనలు చేయాలని కోరారు.టిడిపి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూచంద్రబాబుది అక్రమ అరెస్ట్ అన్నది జగమెరిగిన సత్యమని. దానిని యావత్ దేశం వ్యతిరేకస్తుందని అన్నారు. క్వాష్ పిటిషన్, బెయిల్ పిటిషన్ ల పై నేడు విచారణ జరుగుతుందని, న్యాయ స్థానల పై తమకు నమ్మకం ఉందని అన్నారు.అధర్మం యొక్క విజయం తత్కాలికమైనని, వాటిని చూసి వైసిపి నాయకులు పిశాచిక ఆనందం పొందొచ్చని అంతిమంగా ధర్మమే గెలుస్తుందని అన్నారు. దేవాలయాలపై దైవత్వం పై నమ్మకం ఉందని ప్రత్యేక పూజలు చేశామని తెలిపారు.రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.చంద్రబాబు అక్రమ అరెస్టు, జైల్లో వసతుల కల్పనలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, పల్లెలు పట్టణాలు మండలాలు జిల్లాలు రాష్ట్రాలు దేశాలు అన్న తేడా లేకుండా గతంలో ఎన్నడూ లేని విధంగా దాదాపు వంద దేశాల్లో ఉన్న కోట్లాది తెలుగు ప్రజలు బయటకు వచ్చి నిరసనలు తెలిపారని అన్నారు.ఆంధ్ర రాష్ట్రంలో నిర్బంధాలను అక్రమ కేసులను, లాఠీలను, తూటాలను ఎదుర్కొంటూ జనసేన కమ్యూనిస్ట్ పార్టీలు టీడీపీ తో కలిసి చంద్రబాబు కు అండగా నిలుస్తున్నాయని అన్నారు.

టిడిపి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ నాయకత్వంలో ప్రార్థన మందిరాల్లో ప్రార్ధనలు నిర్వహిస్తున్నామని, అరాచకానిది అధర్మానిది తాత్కాలిక విజయమేనని ధర్మాన్నిదే తుది విజయమని అన్నారు.కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కురుగుండ్ల రామక్రిష్ణ, పాసిం సునీల్ కుమార్, కొమ్మి లక్ష్మి నాయుడు, కావలి నియోజకవర్గ ఇంఛార్జి మాలెపాటి సుబ్బానాయుడు, మాజీ మంత్రి తాళ్లపాక రమేష్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు జెన్నీ రమణయ్య, రాజా నాయుడు, నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత అరుదైన హైబ్రిడ్ పక్షి

## గువ్వ, పావురం కలయికతో కొత్తరకం పక్షి



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) పరవశించే ప్రకృతిలో అద్భుతాలు ఎన్నో ఎన్నెన్నో, పక్షుల కిలకిలా రావాలతో పచ్చని ప్రకృతి ఒడిలో సేదతీరే ప్రాణులు ఎన్నో, ప్రకృతి నుంచి నేర్చుకునే విషయాలు కూడా ఎన్నో ఉన్నాయనడానికి ఈ ఫోటో దర్పణం పడుతుంది.గువ్వ, పావురం రెండు వేర్వేరు జాతుల పక్షులు, గువ్వల సమూహం పావురాల సమూహం వేరువేరుగా జీవిస్తాయి. ఒక రకంగా చెప్పాలంటే రెండు పక్షులు ఒకే రకంగా ఉన్న పోలికల్లో వ్యత్యాసం స్పష్టంగా కనబడుతుంది కానీ, గువ్వ పావురంతో వచ్చిన క్రాస్ బ్రీడ్ పక్షి అరుదుగా కనిపించింది. తల మెడ భాగం చూస్తే గువ్వను పోలివుంది. మిగతా భాగం మొత్తం పావురాన్ని పోలి ఉంది. ఇలాంటి పక్షులు ఉండడం చాలా అరుదు. అటవీ ప్రాంతంలో హైబ్రిడ్ పక్షి పుట్టుక మామూలు విషయం కాదు. ఇలాంటి అరుదైన పక్షి చాలా చలాకీగా ఉండడం కెమెరాకు చిక్కి చిక్కినట్లే వెళ్లడం జరిగింది. ఇలాంటి అరుదైన పక్షిని మీరు ఎప్పుడు చూసి ఉండరు.

### హైబ్రిడ్ పక్షిని చూస్తే ఆశ్చర్యంగా ఉంది ఆనందంగా ఉంది

అరుదైన హైబ్రిడ్ పక్షి మన ప్రాంతంలో ఉండడం ఆశ్చర్యం కలిగిస్తుందని, చాలా సంతోషంగా ఉందని అరుదైన పక్షిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఫారెస్ట్ అధికారి బాబు రాజు తెలిపారు.

# 22 కి క్వాష్ పిటీషన్ విచారణ వాయిదా

**విజయవాడ :** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణ ముగిసింది. రిమాండ్ ఉత్తర్వుల సస్పెన్షన్, ఎఫ్ఐఆర్ క్వాష్ పిటిషన్‌పై వాదనలు జరిగాయి.

మరో బెంచ్‌లో ఇన్నర్‌రింగ్ రోడ్ మార్పు కేసులో బెయిల్ అంశంపై విచారణ జరుగుతుంది. ఈ బెయిల్ పిటిషన్‌పై విచారణ 21కి వాయిదా వేశారు. చంద్రబాబు తరపున వాదించేందుకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా.. సీనియర్ లాయర్ సిద్ధార్థ్ అగర్వాల్, లండన్ నుంచి వర్చువల్‌గా హరీష్ సాల్వే వాదనలు వినిపిస్తున్నారు. సీఐడీ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి.. ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపిస్తున్నారు. ప్రభుత్వం తరపున రంజిత్‌కుమార్ వాదనలు వినిపిస్తున్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఇప్పటికే జ్యుడీషియల్ రిమాండ్ ఉత్తర్వులను కొట్టివేయాలని పిటిషన్‌లో చంద్రబాబు కోరారు. చట్టవిరుద్ధంగా అరెస్ట్ చేశారంటూ చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు సమయం ఇచ్చింది. దీంతో గత శుక్రవారమే క్వాష్ పిటిషన్ పై కౌంటర్ దాఖలు చేసింది సీఐడీ. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు వినిపించేందుకు చంద్రబాబు తరపున, అటు సీఐడీ తరపున వాదనలు వినిపిస్తున్నారు లాయర్లు.

# చంద్రబాబుకు మద్దతుగా నిరసనలు

**హైదరాబాద్ :** ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టును వ్యతిరేకిస్తూ... తెలుగుదేశం ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని టీడీపీ శ్రేణులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నాయి. పోలీసులు కూడా టీడీపీ నేతలు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. ఆందోళనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో టీడీపీ నేతలను ముందస్తుగా అరెస్ట్ చేస్తున్నారు. దీంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.విశాఖలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జిని పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. సింహాచలం వరకు కాలినడకన వెళ్తూ.. చంద్రబాబు అరెస్టుపై నిరసన తెలపాలని వారు పిలుపునిచ్చారు. దీంతో విశాఖ పోలీసులు అప్రమత్తమయ్యారు. వారిని ముందస్తు అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జిని వారి వారి ఇళ్లలోనే నిర్బంధించారు. అయినా.. సింహాచలం వెళ్లేందుకు టీడీపీ నేతలు, కార్యకర్తలు ప్రయత్నించారు. వారిని ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకుంటున్నారు పోలీసులు. చంద్రబాబు విడుదల కాంక్షిస్తూ సింహాచల అప్పన్నను మొక్కుకునేందుకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడంపై టీడీపీ నేతలు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దైవదర్శనానికి వెళ్లనీయకుండా అడ్డుకోవడంపై మండిపడుతున్నారు. సింహాచలం కొండ కింద టీడీపీ నేత గిడ్డి ఈశ్వరిని పోలీసులు అడ్డుకున్నారు. సింహాచల గుడి దగ్గర టీడీపీ నేతల అరెస్టులు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం, పోలీసుల తీరుపై టీడీపీ నేతలు ఫైరవుతున్నారు. సింహాచలం అప్పన్న స్వామి దర్శనం చేసుకోవడం కూడా ఈ ప్రభుత్వంలో తప్పేనా అంటూ ప్రశ్నిస్తున్నారు. గుడి వెళ్తామంటే... ఎందుకీ ఉలికిపాటు అని నిలదీశారు.విజయవాడలోనూ టీడీపీ నేతలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ దుర్గగుడికి కాలినడకన వెళ్లాలని టీడీపీ నేతలు పిలుపునిచ్చారు. అలర్ట్ అయిన పోలీసులు... దుర్గగుడికి వెళ్తున్న టీడీపీ నేతలు వైవీబీ రాజేంద్రప్రసాద్, బూరగడ్డ వేదవ్యాస్‌ను అరెస్ట్ చేశారు. వారిద్దరినీ గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దుర్గగుడిలో అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టేందుకు వెళ్తున్న బుద్ధా వెంకన్నను కూడా పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. ఆయన్ను విజయవాడ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గుంటూరులోనూ మహాధర్నాకు పిలుపునిచ్చిన తెలుగుదేశం పార్టీ. దీంతో అప్రమత్తమైన పోలీసులు... మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు హౌస్ అరెస్ట్ చేశారు. ప్రత్తిపాటి ఇంటి దగ్గర భారీగా మోహరించారు. తాడేపల్లిలో టీడీపీ నేత తెనాలి శ్రావణ్ కుమార్‌ను కూడా గృహనిర్బంధం చేశారు.

# మహిళా బిల్లు ఆమోద... అక్కతో,చెల్లి సెల్ఫీతో ఆనందం

ఎమ్మెల్సీ కవితతో కాబోయే ఎమ్మెల్యే అధ్యర్థి లాస్యనందిత
సెల్ఫీజితెలంగాణ మహిళలను జాగ్రుతి చేసిన ఎమ్మెల్సీ కవిత.
గల్లి కాదు, ఢిల్లీలో లొల్లి చేస్తే
చట్టసభల్లో దేశమహిళకు దక్కింది గౌరవం.
నూతన బిల్లుతో పార్లమెంట్లో
181 మహిళలు అడుగు పెట్టబోతున్నారు కవిత.
బిఆరెఎస్ 33'/. మహిళలకు
రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ
ఏకగ్రీవం తీర్మానం చేసింది గతంలో



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ఈరోజు పార్లమెంటు వేదికగాచారిత్రాత్మక నిర్ణయం వెలువడింది.భారత దేశ నారీలోకానికితీపి కబురెకాదు, చిరస్మరణీయంగా మిగిలిపోయే ఆనందాన్ని పంచింది ఆ వేదిక . ఎన్డీయే ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడమే కాకుండా పార్లమెంటు లో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపింది.క్యాబినెట్ బిల్లు ఆమోదం పొందడంతో దేశ మహిళా లోకం ఆనందంలో మునిగి తేలుతున్నారు.మహిళ బిల్లురిజర్వేషన్ బిల్లు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడం ఎంతో సంతోషంగా ఉందన్నారు ఎమ్మెల్సీ కవిత.ఇవాలా లోక్ సభలోమహిళా బిల్లు పై చర్చ జరుగుతోంది, ఆపై రేపు రాజ్యసభలో కూడా మహిళా రిజర్వేషన్ బిల్లు పై చర్చ జరుగుతుంది.ఈబిల్లు చట్టరూపం దాల్చిన తర్వాత చట్టసభల్లో సుమారు181 మంది మహిళలు అడుగు పెట్టబోతున్నారని పేర్కొన్నారు.అసలు ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు పై ఎన్నేళ్లు గా లొల్లి నడుస్తుంది.ముఖ్యంగా భారతదేశంలోనిచట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు ఈ మహిళ రిజర్వేషన్ బిల్లు.2008 రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందినా, లోక్ సభలోమాత్రం తొక్కిపెట్టారు.కేంద్రంలో ఉన్న ప్రభుత్వం దృష్టి సారించకపోవడం ఓ కారణం.గతంలోనేబిఆరెఎస్ పార్టీ కి చెందిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత పార్లమెంటు సమావేశాల్లో మహిళలకు చట్టసభల్లో 33'/.రిజర్వేషన్ కల్పించే బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మహిళా విభాగం ఏకగ్రీవ తీర్మానం చేసిన విషయం విదితమే.అలాగే తెలంగాణ సర్కారు చేయూతతో రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని కవిత పేర్కొన్నారు.సిఎం కేసిఆర్ మహిళా పక్షపాతి అని ప్రశంసించారు సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిలాస్యనందిత.అదిగాక సర్కారు చేపట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఉన్న ఇరవై ఎనిమిది రాష్ట్రాల్లో లేవని కేవలం తెలంగాణలో మాత్రమే సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయి.సిఎం కేసిఆర్ స్థానిక సంస్థల్లో మహిళలకు 50'/. రిజర్వేషన్ కల్పించడమే కాకుండా రాష్ట్రంలో ఉన్న 193 మార్కెట్ కమిటీల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి తన అభిమానాన్ని చాటుకున్నారని లాస్యనందిత వెల్లడించారు.ఈ రోజు మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంలోఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చొరవ వల్లే మహిళా రిజర్వేషన్ బిల్లు ముందడుగు వేసిందన్నారు లాస్యనందిత.ఈరోజుఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా తన నివాసంలోకలిశారు.గల్లి, ఢిల్లీ లో చేసినపోరాటాలు గుర్తు చేస్తూ ఎమ్మెల్సీ కవిత ఎంతో కృషి చేశారని ప్రశంసిస్తూ,కవితకుప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణలో ఎప్పటినుంచో 50 శాతం రిజర్వేషన్

రిజర్వేషన్లు కల్పించే బిల్లును చట్టంగా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ తెలంగాణలో ఎప్పటినుంచో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లను అమలు చేశామన్నారు కేటీఆర్. స్థానిక సంస్థలైన జిల్లా పరిషత్ లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లతో పాటు గ్రామ పంచాయతీలలో తాము సగం సీట్లు మహిళలకు కేటాయిస్తున్నామని మహిళా రిజర్వేషన్ బిల్లుపై తనదైన శైలిలో మంత్రి కేటీఆర్ స్పందించారు. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించే బిల్లు కోసం పోరాడిన, ప్రయత్నాలు చేసిన కేంద్ర ప్రభుత్వం, అన్ని పార్టీల నేతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ బిల్లు కార్యరూపం దాల్చేందుకు సిద్ధంగా ఉంది. అయితే మహిళా బిల్లు సాకారానికి తాము సైతం ఎంతగానో కృషి చేశామన్నారు. దేశ వ్యాప్తంగా ఎంతో మందికి ప్రయోజనం చేకూర్చే ఇలాంటి అంశాలలో అన్ని పార్టీల నేతలు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు. కేంద్రం తీసుకొచ్చిన ఈ బిల్లు చట్టంగా మారితే పార్లమెంట్, అసెంబ్లీలు లాంటి చట్ట సభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ లభిస్తుంది. తెలంగాణలో తాము మాత్రం స్థానిక సంస్థల్లో 50 శాతం మహిళలకు స్థానం కల్పించాలని ట్వీట్ లో మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

### మా పోరాటం ఫలించింది, మహిళా బిల్లుకు మేం పూర్తి మద్దతిస్తాం - కవిత

కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడం పట్ల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంతోషం వ్యక్తం చేశారు. బిల్లును తాము పూర్తిగా స్వాగతిస్తున్నామని తెలిపారు. లోక్ సభలో తాము పూర్తిగా మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు పలుకుతామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం తెస్తున్నందుకు సంతోషంగా ఉందని కవిత అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడం కోసం కేంద్ర కేబినెట్ ఆమోదించడంపై కవిత స్పందించారు. బీఆర్ఎస్ ఈ బిల్లు కోసం ఎప్పటినుంచో పోరాడుతోందని ఎమ్మెల్సీ కవిత గుర్తు చేశారు.

# గ్లాస్ ఈజ్ బ్యాక్

అమరావతి (ప్రశ్న న్యూస్) సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ జనసేన పార్టీ శ్రేణులకు గుడ్ న్యూస్. జనసేన పార్టీకి గ్లాస్ గుర్తును కేటాయిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దీంతో ఆ పార్టీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘానికి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. కిందటిసారి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్నికల్లో జనసేన అభ్యర్థులు గ్లాస్ గుర్తు పైనే పోటీ చేసిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లో 137 స్థానాలు, తెలంగాణ నుంచి 7 లోక్‌సభ స్థానాల్లో జనసేన అభ్యర్థులు పోటీ చేశారు. అయితే, ఈ ఏడాది మే నెలలో కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తును తొలగించింది. దేశవ్యాప్తంగా 26 రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన పార్టీల వివరాలను ప్రకటిస్తూ జనసేన పార్టీ గ్లాస్ గుర్తును కోల్పోయినట్లు ప్రకటించింది. గాజు గ్లాసు గుర్తును ఫ్రీ సింబల్ చేస్తున్నట్లు నాడు ఎన్నికల సంఘం తెలిపింది. కేంద్ర ఎన్నికల సంఘం జనసేన ఎన్నికల గుర్తును తొలగించిన తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు.. పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ నేతలపై విమర్శలు చేశారు. పవన్ తమ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికంటే ముందు ఆయన పార్టీ గుర్తు ఏంటో చెప్పాలంటూ ఎద్దేవా చేశారు. అసలు ఎన్నికల్లో నేరుగా పోటీ చేస్తారా, లేదా చెప్పాలని నిలదీశారు. గాజు గ్లాస్ గుర్తును తిరిగి దక్కించుకుంటామని నాడు జనసేనాని పవన్ కళ్యాణ్ దీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గాజు గ్లాస్ గుర్తును తిరిగి దక్కించుకోవడంతో జనసేన శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు సేవ చేసేందుకు జనసేన అభ్యర్థులు సిద్ధమైన తరుణంలో రిజిస్టర్ పార్టీ అయిన జనసేనకు కేంద్ర ఎన్నికల సంఘం గాజు గుర్తును కేటాయించడం చాలా సంతోషదాయకం. ఈ సందర్భంగా రెండు రాష్ట్రాలు, కేంద్ర ఎన్నికల సంఘంలోని అధికారులు, యావన్మంది సిబ్బందికి పేరుపేరునా నా తరపున, జనసేన పార్టీ తరపున కృతజ్ఞతలు అంటూ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఏపీలో టీడీపీ-జనసేన కలిసి పోటీ చేస్తాయని ఇటీవల రాజమండ్రిలో పవన్ కళ్యాణ్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

# ప్రారంభమైన నూతన పార్లమెంటు

నిలిచిపోయే రోజు అని ఆయన పేర్కొన్నారు. ఈ చరిత్రాత్మకమైన రోజును చూస్తున్నందుకు మనమంతా అదృష్టవంతులమని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీలందరికీ ఆయన అభినందనలు తెలిపారు.

### నూతన పార్లమెంట్ లో ప్రధాని ప్రసంగం

స్పీకర్ మాట్లాడిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ నూతన పార్లమెంటులో తొలి ప్రసంగం చేశారు. కొత్త పార్లమెంటు భవనం ప్రారంభించుకుంటున్న సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అందరినీ నూతన భవనంలోకి స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఆజాదీ అమృత కాలంలో ఇది ఉషోదయం లాంటిదని అన్నారు. భారతదేశ నూతన భవిష్యత్తుకు నిదర్శనమని తెలిపారు. వినాయకచవితి రోజున కొత్త భవనం ప్రారంభించడం శుభ సూచకమని పేర్కొన్నారు. అన్ని పార్టీలు గత వైరాన్ని మర్చిపోవాలని మోదీ ఎంపీలకు విజప్తి చేశారు. కొత్త భవనంలోకి కొత్త సంకల్పం తీసుకెళ్లాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా అందరం నిరంతరం కృషి చేయాలని మోదీ పేర్కొన్నారు. చంద్రయాన్ 3 విజయవంతమవడం దేశంలోని ప్రజలందరినీ గర్వపడేలా చేసిందని అన్నారు. జీ20 శిఖరాగ్ర సమావేశాలకు భారత్ అధ్యక్షత వహించడం, విజయవంతంగా సదస్సును నిర్వహించడం పట్ల భారత్‌కు ఎంతో గౌరవం దక్కిందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా తమ దేశ ప్రభావం పెరిగిందని, గొప్ప విజయాలు భారత్ సాధించగలదని నిరూపించామని పేర్కొన్నారు. ఆధునిక భారతీయతత్వం, ప్రాచీన ప్రజాస్వామ్యాల కలబోతకు చిహ్నంగా ఈరోజు కొత్త పార్లమెంటు భవనంలో కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని అన్నారు. 'దేశానికి సేవ చేయడానికి పార్లమెంటు అత్యున్నత ప్రదేశం. ఈ కొత్త భవనంలో మనం ఏం చేసినా దేశంలోని పౌరులందరికీ అది స్ఫూర్తివంతంగా ఉండాలి. మనం కొత్త అధ్యాయాన్ని ప్రారంభించినప్పుడు గత చేదు అనుభవాల్ని మర్చిపోవాలి. ఈ భవనం కొత్తది. ఇక్కడ ప్రతీదీ కొత్తది. కానీ ఇక్కడ మన వారసత్వపు చిహ్నం ఉంది. అదే నిన్నటిని, నేటిని కలుపుతుంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కొత్త ప్రారంభానికి మొదటి సాక్షి, భావి తరాలకు స్ఫూర్తినిచ్చే పవిత్రమైన సెంగోల్ ఇది. భారత తొలి ప్రధాని పండిట్ నెహ్రూ తాకి సెంగోల్ ఇది.' అని మోదీ మాట్లాడారు.

# సీమ కష్టాలు తెలిసిన వ్యక్తిని

హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు వల్ల డోన్, పత్తికొండ నియోజకవర్గాల్లో ప్రజలకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వం కనీసం భూసేకరణ కూడా చేయకుండా వదిలేసిన ఈ ప్రాజెక్టు కోసం తమ ప్రభుత్వం రూ. 253 కోట్లు ఖర్చు పెట్టి పూర్తి చేసిందని వివరించారు. నీటి విలువ, సీమ కష్టాలు తెలిసిన ప్రభుత్వంగా చిత్తశుద్ధితో ప్రాజెక్టు జాతికి అంకితం చేశామన్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువ నుంచి మెట్ట ప్రాంతాలకు తాగునీరు, సాగు నీరు అందించే కార్యక్రమం అని సీఎం జగన్ అన్నారు. లక్కసాగరం వద్ద పంప్ హౌస్ ఏర్పాటు చేసి ఈ రోజు ఈ 77 చెరువులు నింపే కార్యక్రమం ఉంటుందని చెప్పారు. దాదాపు రోజుకు 160 క్యూసెక్కుల చొప్పున 90 రోజుల్లో 1.24 టీఎంసీల నీళ్లు నింపేట్లుగా కార్యక్రమం మొదలవుతోందని అన్నారు. పక్కనే శ్రీశైలం ఉన్నా కూడా ఈ మెట్ట ప్రాంతాలకు పత్తికొండ, డోన్ మెట్ట ప్రాంతాలకు సాగునీరు అందని దుస్థితి ఉందని వివరించారు. డోన్‌లో అయితే ఒక్క ఎకరా కూడా ఇరిగేషన్ లో లేని పరిస్థితి ఉందని వివరించారు. ఇంతటి దారుణమైన పరిస్థితుల్లో ఉన్నా గతంలో ఎవరూ పట్టించుకున్న పరిస్థితులు లేవని వివరించారు. గతంలో 2019 మార్చిలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగితే, 2018 నవంబర్ అంటే ఎన్నికలకు కేవలం నాలుగైదు నెలల ముందు మాత్రం ఒక జీవో ఇచ్చారని చంద్రబాబును ఉద్దేశించి ప్రసంగించారు. అటువంటి దారుణమైన మోసాలు, పరిస్థితుల మధ్య మీ బిడ్డ అయిన తన ప్రభుత్వం ఏర్పడిందని సీఎం జగన్ అన్నారు.

### 8 మండలాలకు సాగునీరు

అత్యంత కరువుతో కూడిన 8 మండలాలకు 10,130 ఎకరాలకు సాగునీరు అందిస్తూ, ఈ ప్రాంతంలో ఉన్న గ్రామాలకు తాగునీరు అందిస్తూ, 253 కోట్లతో ఈ ప్రాజెక్టుకు పనులు చేపట్టి పూర్తి చేశామని సీఎం జగన్ వివరించారు. ఈ ప్రాజెక్టు వల్ల డోన్, పత్తికొండ రెండు నియోజకవర్గాలకు చాలా మంచి జరుగుతుందని అన్నారు. ఆలూరు, పాణ్యం నియోజకవర్గాలకు కూడా మంచి జరుగుతుందని అన్నారు.

"వెల్దుర్తి, కల్లూరు మండలాల్లో 22 చెరువులకు హంద్రీ నీవా కాలువ నుంచి పైప్ లైన్ కనెక్టివిటీ పూర్తియింది. ట్రయల్ రన్స్ కొనసాగుతున్నాయి. క్రిష్ణగిరి, తుగ్గలి, పత్తికొండ, మద్దికెర, దేవరకొండ మండలాల్లోని 14 చెరువులకు కూడా పైపు లైన్ కనెక్టివిటీ పూర్తయి పైప్ లైన్ కనెక్టివిటీ కొనసాగుతోంది. ప్యాపిలి బ్రాంచ్ కింద ప్యాపిలి, డోన్ మండలాల్లో 19 చెరువులకు పైప్ లైన్ పూర్తయి, ట్రయల్ రన్ కొనసాగుతోంది. జొన్నగిరి బ్రాంచ్ కింద డోన్, తుగ్గలి మండలాల్లో మరో 7 చెరువులకు కూడా కనెక్టివిటీ పూర్తి చేసి ట్రయల్ రన్ కూడా నిర్వహిస్తున్నాం. ఈ ప్రాజెక్టులో కొత్తగా డోన్ నియోజకవర్గంలో అదనంగా అవసరాన్ని బట్టి మరో 8 చెరువులకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. మొత్తంగా 77 చెరువులకు సంబంధించిన ఈ ప్రాజెక్టు పనులన్నింటికీ 253 కోట్లతో పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు ఇవ్వబోతున్నాం" అని సీఎం జగన్ వివరించారు.

# 6 గ్యారంటీలు అంటే 6 నెలలకి ఒక సీఎం

పెద్దశంకరంపేటలో డబుల్ బెడ్ రూమ్? ఇండ్లను ప్రారంభించిన మంత్రి హరీశ్ రావు.. లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన ఆయన కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. 'గద్దెనెక్కే వరకు కాంగ్రెస్ వాళ్లు ఏదైనా చెబుతారు. అధికారం కోసం డ్రామాలు ఆడుతున్నారు. అధికారంలోకి రామని తెలిసి ఏదైనా మాట్లాడి ప్రజల్ని మోసం చేస్తున్నారు. 6 గ్యారెంటీ హామీలు అని చెబుతున్న కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 నెలలకు ఒక సీఎం వస్తాడు. హైదరాబాద్?లో ప్రతి 6 నెలలకు ఒకసారి కర్ఫ్యూ వస్తుంది. 24 గంటల కరెంట్ పోయి రోజుకు ఆరు గంటల కరెంట్ మాత్రమే వస్తుంది. వారానికి రెండు రోజుల పవర్ హాలిడే ఇస్తారు.' అని మంత్రి హరీష్ రావు విమర్శించారు. కాంగ్రెస్ వాళ్లకు కొత్తగా బెంగుళూరు హై కమాండ్ వచ్చిందని హరీష్ ఎద్దేవా చేశారు. బెంగుళూరును తెలంగాణకు రెండో రాజధాని చేస్తారు కావొచ్చునని అన్నారు. ఇకపై ఢిల్లీకి వెళ్లాలంటే బెంగుళూరు మీదుగా వెళ్లాల్సి వస్తుందేమోనని ఎద్దేవా చేశారు. 'కాంగ్రెస్ నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. వారి బోనస్ మాటలు నమ్మి అగం కావొద్దు. కన్నతల్లికి అన్నం పెట్టలేనోడు పినతల్లికి బంగారు గాజులు కొనిస్తాడ అన్నట్టు కాంగ్రెస్ పార్టీ తీరు ఉంది. ఎంత సేపు కేసీఆర్?ని తిట్టుడే తప్ప వాళ్లకు మరో పనిలేదు. కేసీఆర్ అంటే నమ్మకానికి మారుపేరు. చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకున్న వ్యక్తి సీఎం కేసీఆర్.' అని తెలిపారు. రూపాయి ఖర్చు లేకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇచ్చామని మంత్రి హరీష్ వెల్లడించారు. పనిచేసే ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో గొప్పగా ఉంటదని, చెప్పిన ప్రతి హామీ నెరవేర్చామన్నారు. త్వరలోనే పార్టీ మేనిఫెస్టో విడుదల చేస్తామన్నారు.

# భారత్ - కెనడా మధ్య చిచ్చు

ఈ మేరకు వైట్‌హౌస్ కౌన్సిల్ ప్రతినిధి అడ్రియెన్నె వాట్సన్ ఓ ప్రకటన విడుదల చేశారు. కెనడా ప్రధాని ట్రూడో ప్రస్తావించిన ఆరోపణలపై తీవ్ర ఆందోళన చెందుతున్నామని ఆయన పేర్కొన్నారు. 'కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రస్తావించిన ఆరోపణలపై తీవ్ర ఆందోళన చెందుతున్నాం కెనడా భాగస్వామ్య పక్షాలతో మేం నిత్యం సంప్రదిస్తూనే ఉన్నాం. కెనడా దర్యాప్తును కొనసాగించడం, బాధ్యులకు శిక్ష పడటం ఇక్కడ కీలకం' అని శ్వేతసౌధ ప్రతినిధిని ఉటంకిస్తూ కెనడా మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇక, ఖలిస్థానీ వేర్పాటువాదులకు కెనడా ఆశ్రయం కల్పిస్తోందని, ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని ఇటీవల ఢిల్లీ వేదికగా జరిగిన జీ 20 శిఖరాగ్ర సదస్సుకు హాజరైన ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడోకు ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

జీ20 సదస్సు తర్వాత ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాల్లో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఫలితంగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలకు కూడా బ్రేక్ పడింది. ఇరు దేశాల మధ్య రాజకీయ విభేదాలు పరిష్కారమైన తర్వాతే ఈ చర్చలను పునఃప్రారంభిస్తామని భారత్ ఉద్ఘాటించింది. తాజాగా నిజ్జర్ హత్య అంశంపై భారత్, కెనడా మధ్య ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. హరదీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తం ఉందని ఆరోపించిన కెనడా ఆ దేశంలోని మన రాయబారిపై బహిష్కరించింది. ఈ చర్యను తీవ్రంగా ఖండించిన భారత్.. కెనడాకు గట్టిగానే బదులిచ్చింది. భారత్‌లోని కెనడా దౌత్యవేత్తకు సమన్లు ఇచ్చి ఐదు రోజుల్లో మా దేశం విడిచి వెళ్లాలని ఈ మేరకు విదేశాంగ శాఖ అల్టిమేటం జారీ చేసింది. ఇక, నిజ్జర్ అంశాన్ని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, యూకే ప్రధాని రిషి సునాక్‌లతో తరుచూ ట్రూడో ప్రస్తావిస్తున్నారు. ఇక, హరదీప్ సింగ్ నిజ్జర్ జూన్ 18న సిక్కుల ప్రాబల్యం అధికంగా ఉండే సర్రే సిటీ గురుద్వార సమీపంలో హత్యకు గురయ్యాడు. 97లో పంజాబ్ నుంచి కెనడాకు వలసవెళ్లిన హర్దీప్ సింగ్ దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొన్నాడు. 2020లో హర్దీప్ సింగ్ నిజ్జర్‌ను అంతర్జాతీయ టెర్రరిస్ట్‌గా ప్రకటించారు.

# తెలుగు రాష్ట్రాలపై మహిళా రిజర్వేషన్ బిల్లు ఎఫెక్ట్

30 నుంచి 40 నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చాల్సి ఉంటుంది. అసెంబ్లీ స్థానాల వారీగా మహిళా అభ్యర్థుల కోసం అన్వేషణ కొనసాగించాల్సి ఉంటుంది. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను ప్రకటించలేదు. అయితే బిల్లు వచ్చాక, అందుకు అనుగుణంగా సీట్లను సర్దుబాటు చేసుకోవాల్సి ఉంది.

### 58 అసెంబ్లీ సీట్లు మహిళలకు కేటాయించాల్సిందేనా.?

ఆంధ్రప్రదేశ్‌లో 175 అసెంబ్లీ సీట్లతోపాటు 25 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. ఇందులో 58 అసెంబ్లీ టికెట్లు, 8 పార్లమెంట్ స్థానాలను మహిళలకే కేటాయించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు మెజార్టీ స్థానాలను పురుషులకే కేటాయించిన పార్టీలు మహిళా బిల్లుతో తెలుగు రాష్ట్ర రాజకీయాలు మొత్తం మారిపోనున్నాయి. శాసనసభల్లో మహిళలకు భారీగా ప్రాధాన్యం పెరగనుంది. అసెంబ్లీ సీట్లే కాకుండా మంత్రి వర్గంలోనూ మహిళలు మహరాణులు కానున్నారు. మహిళా బిల్లుతో పురుషాధిపత్యానికి కొంత చెక్ పడనుంది.

### తొలిసారి బిల్లు ఎప్పుడు ప్రవేశపెట్టారు

చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు బిల్లు ఈనాటిది కాదు. తొలిసారి ఈ బిల్లును 1996లో అప్పటి ప్రధాన మంత్రి హెచ్‌డీ దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. తర్వాత వాజ్‌పేయీ హయాంలో నాలుగుసార్లు, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ ప్రవేశపెట్టారు. చివరకు ఈ బిల్లు 2010లో రాజ్యసభలో 186-1 ఓట్ల తేడాతో ఆమోదం పొందినా లోక్‌సభలో మాత్రం పెండింగ్ లోనే ఉండిపోయింది. 2014లో లోక్‌సభ రద్దు కావడంతో అక్కడ బిల్లు మురిగిపోయింది. మహిళా బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ వస్తున్న వేళ కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల వేళ ఈ కీలక బిల్లుకు ఆమోదం తెలపడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందితే లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలవుతాయి.

# చంద్రబాబుకు తప్పని నిరీక్షణ

పైన రాజకీయ దురుద్దేశంతోనే కేసు నమోదు చేసారని వాదించారు. కేసులో చంద్రబాబు ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు లేవని కోర్టు ముందు వివరించారు. చంద్రబాబు అరెస్ట్ సమయంలోనే రిమాండ్ రిపోర్టు పైన ఏసీబీ కోర్టులో జరిగిన వాదనల్లోనే సీఐడీ నిబంధనలు పాటించలేదని చంద్రబాబు తరపు న్యాయవాదులు వాదించారు. ఎటువంటి ఆధారాలు లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేసారని పేర్కొన్నారు. అవినీతి నిరోధక చట్టం నమోదు పైన వాదనల్లో ప్రస్తావించారు.17 ఏ సెక్షన్ ఏం చెబుతోంది..సీఐడీ ఏం చేసిందనేది చంద్రబాబు తరుపు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించారు. గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబును అరెస్ట్ చేసారని కోర్టుకు నివేదించారు. ఈ రోజు జరిగిన వాదనల్లో చంద్రబాబు తరపున హరీష్ సాల్వే చంద్రబాబు అరెస్ట్ వ్యవహారం చట్ట విరుద్దంగా సాగిందని పేర్కొన్నారు. ఇటు సీఐడీ తరపున ముఖుల్ రోహిత్గీ వాదనలు వినిపించారు. క్వాష్ పిటీషన్ కు చంద్రబాబు అనర్హుడని వాదించారు. ఎఫ్ఐఆర్ చేసిన వెంటనే చంద్రబాబును అరెస్ట్ చేయలేదన్నారు. రెండేళ్ల సుదీర్ఘ విచారణ తరువాత అధారాలతోనే అరెస్ట్ చేసారని వివరించారు. విచారణ చేస్తున్న అధికారులకు స్వేచ్ఛ ఇస్తూ క్వాష్ పిటీషన్ కొట్టేయాలని కోరారు. సెక్షన్ 319 ప్రకారం ఎన్ని ఛార్జ్ షీట్లు అయినా వేయచ్చు ఎంతమందినైనా విచారించవచ్చని గుర్తు చేసారు. ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా నిధుల దుర్వినియోగం జరిగినట్లు తేలిందని చెప్పారు. బోగస్ కంపెనీల ద్వారా ప్రజాధనం మళ్లించారని కోర్టు ముందు వాదించారు. ఈ డీల్ కు కేబినెట్ ఆమెదం లేదని రోహిత్గీ కోర్టుకు నివేదించారు. నిధులు మళ్లించిన షెల్ కంపెనీలపై ఆరా తీస్తున్నామని కోర్టుకు తెలిపారు. చంద్రబాబు పథకం ప్రకారమే తన అనుచరులతో కలిసి రూ 317 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేసారని తన వాదనల్లో పేర్కొన్నారు. ఇదే సమయంలో ఏపీ హైకోర్టులో మరో బెంచ్ లో అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో దాఖలు చేసిన పిటీషన్ విచారణను కోర్టు గురువారానికి వాయిదా వేసింది. స్కిల్ స్కాం కేసులో విచారణలో ఉన్న సమయంలోనే సీఐడీ అమరావతి కేసులో పీటీ వారెంట్ కోసం కోర్టును ఆశ్రయిస్తుందనే సమాచారంతో చంద్రబాబు తరపు న్యాయవాదులు ఈ పిటీషన్ దాఖలు చేసారు. దీనిని విచారణకు స్వీకరించిన హైకోర్టు ఈ నెల 21న తదుపరి విచారణ కొనసాగించాలని నిర్ణయించింది.

# క్యాలెండర్‌ప్రకటించిన ఎన్ టీఏ

**న్యూఢిల్లీ :** దేశంలోని ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలకు సంబంధించి 2024-25 విద్యా సంవత్సరానికి నిర్వహించే పలు ప్రవేశ పరీక్షల వార్షిక క్యాలెండర్‌ను 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ)' ప్రకటించింది. ఎన్టీఏ ప్రకటించిన పరీక్షల షెడ్యూలులో నీట్, జేఈఈ, సీయూఈటీ, నెట్ వంటి పరీక్షల తేదీలు ఉన్నాయి. అధికారిక వెబ్‌సైట్‌లో పరీక్షల షెడ్యూలును అందుబాటులో ఉంచింది. ప్రవేశ పరీక్షల షెడ్యూలు ఇలా.. జేఈఈ మెయిన్ మొదటి విడత పరీక్షలను జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్షలు నిర్వహించనున్నారు.? జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలను ఏప్రిల్ 1 నుంచి 15 వరకు కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్షలు నిర్వహించనున్నారు. నీట్ యూజీ ప్రవేశ పరీక్షను మే 5 దేశవ్యాప్తంగా నిర్వహించనున్నారు. పెన్ను పేపర్/ఓఎంఆర్ విధానంలో ఈ పరీక్ష నిర్వహిస్తారు. సీయూఈటీ (యూజీ) ప్రవేశ పరీక్షను మే 15 నుంచి 31 మధ్య కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించనున్నారు.

# మీ స్క్రిప్ట్ రైటర్‌ను మార్చుకోండి పప్పుజీ

ఝార?ండ్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల విభజన ప్రణాళికాబద్ధంగా జరిగిందన్నారు. ఈ మూడు రాష్ట్రాల విభజన సమయంలో అక్కడి ప్రజలు సంబరాలు చేసుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. కానీ, తెలంగాణ, ఏపీ విభజన సమయంలో యూపీఏ ప్రభుత్వం ఇరు రాష్ట్రాల ప్రజలు సంతృప్తిపర్చలేకపోయిందని మోదీ అన్నారు. కొత్త రాష్ట్రం వచ్చినా తెలంగాణ సంబరాలు చేసుకోలేపోయిందని, మరోవైపు ఏపీ ప్రజలుసైతం తీవ్ర ఇబ్బంది పడ్డారని మోదీ అన్నారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ మండిపడ్డారు. తెలంగాణ అమరులను, వారి త్యాగాలను అవహేళన చేస్తూ ప్రధాని మోదీ మాట్లాడడం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని అవమానపరచడమేనని సోషల్ మీడియా ఎక్స్ (ట్విటర్)లో ట్వీట్ చేశారు. దీనికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. మీ స్క్రిప్ట్ రైటర్‌ను మార్చుకోండి పప్పుజీ అంటూ ఎక్స్ వేదికగా సమాధానమిచ్చారు. 1400 మంది అమరవీరుల మరణానికి కారణమైన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు సిగ్గు లేకుండా ప్రధానిని ప్రశ్నిస్తోందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఒకే ఓటు - రెండు రాష్ట్రాలు అని తొలిసారి పిలుపునిచ్చింది దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయినని అన్నారు. రాహుల్ గాంధీ ముత్తాత నుంచి ఇప్పటి వరకు అందరూ తెలంగాణను మోసం చేశారని ధ్వజమెత్తారు. వందలాది మంది అమరవీరుల మరణానికి కారణమైనందుకు నెహ్రూ కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు క్షమాపణలు చెప్పాలని ప్రశ్నించారు. జవహర్‌లాల్ నెహ్రూ - జెంటిల్‌మెన్ ఒప్పందం పేరుతో తెలంగాణను ఆంధ్రాలో విలీనం చేశారని బండి సంజయ్ అన్నారు. 1969లో ఇందిరాగాంధీ అధికారంలోకి వచ్చినప్పుడు దాదాపు 369 మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటైన రోజు నుంచి తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామని 1985లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 1400 మంది ప్రాణాలను బలిగొన్న తర్వాత రాబోయేది బీజేపీ ప్రభుత్వమని తెలిసి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టారని బండి సంజయ్ విమర్శించారు.

# కాంగ్రెస్‌తో ఆగం కావద్దు

**మెదక్ :** సంగారెడ్డి జిల్లాలో మంత్రి హరీష్ రావు పర్యటించారు. జిల్లాలో నూతనంగా ప్రకటించిన తడ్కల్ మండలం కృతజ్ఞత సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీల కార్డ్ సంతకం లేని పోస్ట్ డేటెడ్ చెక్ లాంటిది అంటూ విమర్శించారు. 6 గ్యారెంటీలు ఏమో కాని కాంగ్రెస్ వస్తే మాత్రం 6 నెలలకు ఓ సీఎం వస్తారు.. హైదరాబాద్ లో కర్ఫ్యూ వస్తుంది.. కాంగ్రెస్ సెకండ్ హైకమాండ్ బెంగళూరులో తయారైంది.. ఢిల్లీకి కాంగ్రెస్ వాళ్లు క్యూ కడతారు అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్లు వస్తే రెండో రాజధాని బెంగళూరు అవుతుంది అంటూ ఆయన తెలిపారు.కన్న తల్లికి అన్నం పెట్టలేనోడు పినతల్లికి బంగారు గాజులు కొనిస్తా అన్నట్టు కాంగ్రెస్ పార్టీ తీరు ఉంది అని హరీశ్ రావు అన్నారు. ఎంత సేపు కేసీఆర్ ని తిట్టుడే తప్పా వాళ్ళకి వేరే పని లేదు.. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ఆగం కావద్దు.. త్వరలో బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేస్తాం.. బీఆర్ఎస్ మేనిఫెస్టో అద్భుతంగా ఉంటుంది అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళని మించి ఉంటుంది.. కేసీఆర్ చెబితే చేస్తాడు.. మాట ఇస్తే మాట మీద నిలబడుతాడు.

లక్షా 10 వేలకు పైగా ఉన్న రుణాలను త్వరలోనే మాఫీ చేస్తామన్నాడు.కాంగ్రెస్ వాళ్లు కొత్తగా మేనిఫెస్టో అంటూ బయలు దేరారు.. ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత కరెంట్ అన్నాడు.. అది ఉచిత కరెంట్ కాదు ఉత్త కరెంట్ అయ్యింది అని మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. కర్ణాటకలో మహిళలకు ఉచిత బస్ అన్నారు.. ఉన్న బస్సులు కూడా నడుస్తలేవు అంటూ మంత్రి హరీశ్ రావు సెటైర్ వేశాడు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే కుక్క తోక పట్టి చెరువు ఈదినట్టే.. కాంగ్రెస్ వాళ్లు చెవిలో పువ్వులు పెడుతున్నారు.. బీఆర్ఎస్ పార్టీ అంటే మాట తప్పని పార్టీ.. మడమ తిప్పని పార్టీ అంటూ హరీశ్ రావు చెప్పుకొచ్చారు.

# కవితపై అరుణ ఫైర్

**హైదరాబాద్ :** మహిళ బిల్లును కవిత కోసమే మోడీ పెడుతున్నట్టు మాట్లాడుతుందని ఎమ్మెల్సీ కవితపై బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఫైర్ అయ్యారు. కేసులను తప్పు దోవ పట్టించేందుకు నాటకాలు ఆడకు అంటూ మండిపడ్డారు. బీజేపీ ఇచ్చిన హామీలనే మోడీ నెరవేరుస్తున్నారని తెలిపారు. కేసీఆర్, కవితలు మాట్లాడడం విచారకరం అన్నారు. అసెంబ్లీ సీట్లలో మహిళలకు ఎన్ని ఇచ్చారు? అంటూ ప్రశ్నించారు. మహిళ అయిన తన పైన అడ్డగోలుగా మీ నాయన మాట్లాడారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కి మహిళల పట్ల ఉన్న గౌరవం ఇది అంటూ మండిపడ్డారు. మీ నాన్నకి చెప్పు మహిళలను గౌరవించమని అంటూ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్ళీ కేంద్రంలో బీజేపీ అధికారం లోకి వస్తుందన్నారు. తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తేనే పేదలతో సహా అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మోడీ భారత ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటుతుంటే కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోతుందని అన్నారు.దేశంలో మత చిచ్చు, వైసమ్యాలు సృష్టిస్తుంది కాంగ్రెస్ అంటూ మండిపడ్డారు. సనాతన ధర్మం లేకుండా చేయాలని కాంగ్రెస్ చూస్తుందన్నారు. గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజల్ని మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నారని తెలిపారు. కర్ణాటకలో 4 వేల పెన్షన్ ఇస్తున్నారా? అంటూ మండిపడ్డారు. అభివృద్ధికి నిధులు ఉండవని ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అన్నది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. అధికారం కోసమే కాంగ్రెస్ హామీలు? అమలు కోసం కాదని మండిపడ్డారు. దేశం కోసం, రాష్ట్రం కోసం ఎప్పుడైనా ఆలోచన చేశారా? వాళ్ళు మూడు గ్యారంటీలు ఇవ్వాలన్నారు. మా ఎమ్మెల్యేలు పార్టీ మారారని అన్నారు. అధికారంలోకి వస్తే స్కాం లు ఉండవన్నారు. తెలంగాణ చరిత్రను తప్పి దారి పట్టించమని గ్యారంటీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశం, రాష్ట్రాల అభివృద్ధి ధ్యేయంగా బీజేపీ, మోడీ ప్రభుత్వం పథకాలు తీసుకొస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల నెరవేరే విధంగా బీజేపీ మేనిఫెస్టో ఉంటుందన్నారు.

# బ్రహ్మణికి పోసాని కౌంటర్

**రాజమండ్రి :** ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో అరెస్ట్ అయిన టీడీపీ అధినేత చంద్రబాబుపై హాట్ కామెంట్లు చేశారు పోసాని కృష్ణ మురళి.. ఇదే సమయంలో.. ఆయన కోడలు నారా బ్రహ్మణి కామెంట్లకు కౌంటర్ ఇచ్చారు.. ఇప్పటికైనా చంద్రబాబు చేసిన తప్పును ఒప్పుకోవాలి.. చంద్రబాబు ఏడాది పాటు జైలులో ఉండి బయటకు వచ్చే టప్పుడు నిజాయతీగా వస్తే మాకు అభ్యతరం లేదన్నారు. చంద్రబాబు గతంలో 17 సార్లు కోర్టుల నుంచి స్టేలు తెచ్చుకున్నారని విమర్శించారు. చంద్రబాబు హయాంలో పోలవరం ప్రాజెక్టు ఏటీఎంగా మారిందని గతంలో ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారని గుర్తుచేశారు. మరోవైపు.. చంద్రబాబుకు దోమ తెరలు, ఏసీ ఏర్పాటుపై చర్చ సాగుతోన్న తరుణంలో.. చంద్రబాబుకు దోమలు కరుస్తుంటే.. దోమల మందు, ఏసీ, దోమల తెరలను నేను కొనిస్తా.. ఇచ్చిరండి అంటూ టీడీపీ నేతలకు సలహా ఇచ్చారు.. ఇక, నారా బ్రహ్మణి మాటలు విని నవ్వుకోవాలంటూ సెటైర్లు వేశారు.. బ్రాహ్మణి మాటలు వింటే జడ్జి మీద కూడా కేసులు పెట్టాలేమో అని కౌంటర్ ఇచ్చారు.. బ్రాహ్మణి నేను అడిగే నాలుగు ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.. మీ తాతయ్యను వెన్నుపోటు పొడిచిందెవరు? మీ తాతయ్యను చెప్పుతో కొట్టిందెవరు? మీ తాతయ్యను చంపిందెవరు ? బ్రహ్మణి చెప్పాలి అంటూ సవాల్ చేశారు పోసాని కృష్ణమురళి.ఏదిక్కైనా వెళ్లండి బాగుపడతారు.. దిక్కుమాలిన చంద్రబాబు వైపు మాత్రం వెళ్లకండి అని సలహా ఇచ్చారు పోసాని.. రామారావును వెన్నుపోటు పొడిచావు ఒప్పుకోవు.. రామారావును చంపావు ఒప్పుకోవు.. రామారావును వెన్నుపోటు పొడిచింది కూడా ప్రజలకోసమే అంటే ఎలా? అని ప్రశ్నించారు. 23 మంది ఎమ్మెల్యేలను డబ్బిచ్చి కొన్నది కూడా ప్రజలకోసమేనా..? అవినీతి పనులు చేస్తే జైల్లోనే పెడతారు.. జైల్లో ఉన్నప్పుడు ప్రశాంతంగా ఏడాదో.. ఏడాదిన్నరో ఉండొచ్చు కదా? జైల్లో ఉండి ర్యాలీలు.. ధర్నాలతో నీకేం పని అని నిలదీశారు. 17 సార్లు కోర్టుల నుంచి స్టేలు తెచ్చుకున్నావ్.. దేశంలో ఎవరికీ ఇన్ని స్టేలు లేవన్నారు పోసాని కృష్ణ మురళి.ఇక, ఐ అండ్ పీఆర్ కమిషనర్ విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. 22వ నంది నాటకోత్సవలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మొత్తం 115 ఎంట్రీలు వచ్చాయి.. అందులోంచి 38 ఫైనల్ కు ఎంపిక చేశారు.. 12 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా స్క్రూటినీ చేశాం.. మొత్తం 73 అవార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. పద్యనాటకానికి రూ.50 వేలు, సోషల్ ప్లే కి రూ. 40 వేలు, సోషల్ ప్లే లెట్ లకు రూ. 25 వేలు, చిల్డ్రన్ ప్లే లెట్ లకు రూ. 25 వేలు, కాలేజీ యూనివర్సిటీ ప్లే లెట్ లు రూ. 25 వేలు ఇవ్వనున్నట్టు వెల్లడించారు. మరోవైపు.. సీల్డ్ కవర్ లో ఫైనలిస్టుల జాబితా తీసుకొచ్చి వారే చెపుతారు జ్యూరీలు.. ఫైనల్ కోసం ముగ్గురు జడ్జిలను గుర్తిస్తున్నాం అని ఏపీ చలనచిత్ర సినిమా టీవీ నాటకరంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణమురళి అన్నారు

# మేడ్చల్ జిల్లాకి ఫుడ్ ఇన్స్పెక్టర్ ఉన్నట్టా.. లేనట్టా.?

- చికెన్ సెంటర్లలో ఉచితంగా దొరికే కోళ్ల చర్మం ఎముకల వ్యర్థాలతో ఫాస్ట్ ఫుడ్ తయారీ
- నిషేధిత రసాయనాలను వాడుతూ రంగురంగుల వంటకాలు
- కల్తీలతో వినియోగదారులను ఆకట్టుకుంటున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకులు
- దాడులు మరిచిన ఫుడ్ ఇన్స్పెక్టర్లు మామూళ్ల కె పరిమితమా.?
- తెలంగాణ వ్యాప్తంగా ఫుడ్ ఇన్స్పెక్టర్లు డ్యూటీ చేయడం మానేశారా.?
- కెసిఆర్ ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యం గాలిలో దీపమా.?



మేడ్చల్ టౌన్ (ప్రశ్న న్యూస్) కొత్త ఆస్పత్రులు కడుతున్నాం వెయ్యిల సంఖ్యలో డాక్టర్లను తయారు చేసుకుంటాం అని గొప్పలు చెప్పుకోవడమే తప్ప ప్రజల ఆరోగ్యం పై కల్తీ మాఫియా తాండవం చేస్తుంటే దానిని నిర్మూలించి అనారోగ్య బారిన పడకుండా స్వచ్ఛమైన ఆహార పదార్థాలు అందిద్దామని పాలకులకు లేకపాయ ఇలా ఉంది పాలన అంటున్నారు తెలంగాణ ప్రజలు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలో ఫాస్ట్ ఫుడ్ కల్చర్ ప్రజల ఆరోగ్యం పై దాడి చేస్తుంది. నాణ్యత లేని పదార్థాలతో చేస్తున్న వంటలుప్రజలను ఆస్పత్రుల పాలుచేస్తుంది. జంక్ ఫుడ్ పిలిచే ఫాస్ట్ ఫుడ్ అలవాటుగా చేసుకుంటే ప్రాణాల మీదికొచ్చేఅవకాశం ఉన్నా జనాలు పట్టించుకోవడం లేదు. ప్రజాఆరోగ్యం పై ప్రభావం చూపెడుతున్నా నియంత్రించాల్సిన అధికారులు చర్యలు చేపట్టడం లేదు కేవలం నెలల మామూళ్లతో సర్దుకుపోతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా జిల్లాలో ప్రజా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న నాసిరకం, ఆహార పదార్థాలు, టెస్టింగ్ సాల్ట్ వినియోగం,నిబంధనలు పాటించకుండా తయారు చేసే ఫాస్ట్ ఫుడ్ పై దుకాణాలపై అధికారులు చర్యలు తీసుకోకపోవడమే ఇందుకు కారణం.

### కోట్లలో వ్యాపారం..

ఫాస్ట్ ఫుడ్ కల్చర్ ఒకప్పుడు నగరాల్లోనే ఉండేది. ఇప్పుడది ప్రతీ పల్లెకు విస్తరించింది. చిన్నపాటి గ్రామంలో సైతం ఫాస్ట్ ఫుడ్ జనాలు ఇష్టపడుతున్నారు. ఫలితంగా ఆరోగ్యాన్ని పాడుచేసేదే అయిన అధిక లాభాలు వస్తుండడంతో వ్యాపారులు విచ్చలవిడిగా నాసిరకంగా తయారుచేసి విక్రయిస్తున్నారు. మేడ్చల్ పట్టణాలతో పాటు మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో ఇదే తంతు కొనసాగుతుంది మండల కేంద్రాలు, ప్రధాన పల్లెలు, హైవేపై ఉండే గ్రామాల్లో సైతం ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు నిర్వర్తిస్తున్నారు. మేడ్చల్ మండల వ్యాప్తంగా సుమారు 200 పైగా ఫాస్ట్ఫుడ్ సెంటర్లు నడుస్తున్నాయి. వీటిలో రోజుకు తక్కువలో తక్కువగా రూ.10లక్షల వరకు దందా సాగుతోంది. నెలకు మేడ్చల్ పట్టణం, రూరల్ ఏరియాలో కలుపుకొని దాదాపుగా రూ.3కోట్ల వరకు ఫాస్ట్ ఫుడ్ దందా జరుగుతుందంటే ఆశ్చర్యం కలగక మానదు.

### నిబంధనలు బేఖాతర్..

ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు నిబంధనలు బేఖాతర్ చేస్తున్నారు. నాణ్యమైన ఆహార పదార్థాలు, నూనెలు వినియోగించాల్సి ఉండగా ఎక్కువ ఫాస్ట్ సెంటర్లలో కాటన్ ఆయిల్ నాసిరకం నూనెలు, టెస్టింగ్ సాల్ట్ వాడుతున్నట్లు సమాచారం. నాణ్యమైనవి, బ్రాండెడ్ వాడాలంటే ఖరీదు కాబట్టి



తక్కువ రేటుకు దొరికే పదార్థాలు, నూనెలు వాడుతున్నారు. రుచి కోసం ఆహారంలో నిశేధిత రంగులు, రసాయనాలు, టెస్టింగ్ సాల్ట్, కలుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే నాణ్యమైనవి వాడుతున్నామని ఫాస్టెసెంటర్ నిర్వాహకులు చెబుతున్నా ఏళ్ల తరబడిగా అధికారుల పర్యవేక్షణ లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రస్తుతం హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వహణపై తనిఖీలు చేపట్టే అధికారం ఉన్న శాఖలు 'మామూళ్లు'గా వదిలేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

### చికెన్ సెంటర్లలో ఉచితంగా దొరికే వ్యర్థాలతో ఫాస్ట్ ఫుడ్ తయారీ..

**దాదాపుగా చికెన్ సెంటర్లలో ఉచితంగా దొరికే కోళ్ల చర్మం ఎముకలతో ఫాస్ట్ ఫుడ్ తయారు చేస్తున్నారు.**



### ఇవీ ప్రభావాలు..

౨ చికెన్ ఫ్రైడ్ రైస్ చేసేటప్పుడు తెల్లగా మారిన చికెన్ ను ఆరెంజ్ రంగు వేసి కనిపించకుండా చేస్తారు. ఈ కలర్ ప్రభావం ఒకసారి మన చేతికి అంటితే వారం రోజుల వరకు రంగు పోదు. సోయాసాస్ రేటు ఎక్కువ కాబట్టి దానిలో నీరు లేదా కొన్ని రోజులుగా కాగిన నూనెను కాటన్ నూనెను వాడుతున్నట్లు సమాచారం. ఖరీదు తక్కువ..ఆరోగ్యాన్ని దెబ్బతీసే పామాయిల్, కాటన్ నూనె వాడుతున్నట్లు సమాచారం. ఫ్రైస్ వంటి వంటకాలకు చేతికి దొరికిన పిండిని కలిపేస్తున్నారు. దానిలో పురుగులు ఉంటున్నాయి.టమాట సాస్ ఎక్కువ మోతాదులో ఒకేసారి కొని పెడతారు. కొన్ని సందర్భాలలో పాడైన వాటిని పడేయకుండా వాడతారు.చిల్లీసాస్ వాసన చూస్తే వాంతులు రావడం ఖయం అన్నట్లు ఉంటోంది. దీని వాడకంతో డబ్బులు బాగానే సంపాదిస్తారు. కానీ వినియోగదారుల ఆరోగ్యంపై అసలు పట్టింపు ఉండకుండ దందా సాగిస్తారు.

### నిబంధనలు పాటించకుంటే కేసులు నమోదు చేస్తాం..

ప్రజా ఆరోగ్యం దెబ్బతీసే టెస్టింగ్ సార్ నాసిరకం ఆహార పదార్థాలు వాడొద్దు. వంటశాలలు, హొటల్స్ పరిశుభ్రంగా ఉంచాలి. కస్టమర్లకు తాగునీరు ఇవ్వాలి. మాంసాహారం, సూప్లు నిలువ ఉంచినవి వాడొద్దు. ఫాస్ట్ఫుడ్ సెంటర్, హోటల్స్ నిర్వాహకులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలి. లేకుంటే కేసులు నమోదు చేస్తాం.
మేడ్చల్ మున్సిపల్ కమిషనర్

# మహిళా రిజర్వేషన్ బిల్లు ఎంపీలకు అగ్ని పరీక్ష

- మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) నూతన పార్లమెంటు భవనం సెప్టెంబర్ 19న అట్టహాసంగా ప్రారంభమైంది. ఇందులో తొలి బిల్లుగా మహిళా రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు ప్రధాని మోదీ నారీ శక్తి చట్టం అని నామకరణం చేశారు. అదే సమయంలో లోక్ సభలో కాంగ్రెస్, ప్రతిపక్ష నేతలు గందరగోళం సృష్టించారు. బుధవారం నుంచి దీనిపై చర్చను ప్రారంభించనున్నారు. సోమవారం జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అయితే ఈ సందర్భంగా మాట్లాడిన మోదీ ఈ విషయంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఎంపీలకు అగ్ని పరీక్ష అని పేర్కొన్నట్లు ప్రభుత్వ అధికారులు మీడియాకు తెలిపారు. ఈ బిల్లు ఆమోదం పొందితే లోక్‌సభ, రాష్ట్ర శాసన సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలి. అయితే జనగణన, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలు పూర్తయినత తర్వాత 2027 నాటికి చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లను పూర్తి స్థాయిలో అమల్లోకి తీసుకురావాలని కేంద్రం భావిస్తున్నట్లు సమాచారం. కొత్త పార్లమెంటులో తన మొదటి ప్రసంగంలో మోదీ మాట్లాడుతూ మహిళా సాధికారతపై ఉపన్యాసాలు ఇస్తే సరిపోదన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించే భాగ్యం తనకు వచ్చినందుకు దేవుడికి మోదీ కృతజ్ఞత తెలిపారు. "మహిళలు చరిత్ర సృష్టించాల్సిన సమయం ఇది. మహిళా రిజర్వేషన్లపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ రోజు మన ప్రభుత్వం రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టబోతోంది. లోక్ సభ, విధానసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును చాలాసార్లు ప్రవేశపెట్టారని, కానీ దేవుడు నన్ను అనేక పవిత్ర పనులకు ఎంపిక చేశాడు" అని అన్నారు. అయితే తాజాగా లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు 2010లో రాజ్యసభలో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ల బిల్లు కాదని అధికారులు చెప్తున్నారు. ఈ అంశంపై కొత్తగా బిల్లును తీసుకువచ్చినట్లు తెలుస్తోంది. కాబట్టి ఈ బిల్లు రెండు సభల్లో ఆమోదం పొందాల్సి ఉంటుంది. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటిది కాదు. తొలుత 1996లో హెడీ దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. తర్వాత వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాలలోనూ ఈ బిల్లను ప్రవేశపెట్టినప్పటికీ ఎప్పుడూ ఆమోదం లభించలేదు. చివరగా 2010లో రాజ్యసభలో ఆమోదం పొందింది. అయినప్పటికీ లోక్‌సభలో పెండింగ్‌లో ఉండిపోయింది. 2014లో అప్పటి లోక్‌సభ రద్దు కావడంతో బిల్లు అక్కడే ఆగిపోయింది. ఈ బిల్లు నేపథ్యంలో లోక్ సభ స్థానాలను 33శాతం పెంచాలని కేంద్రం భావిస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం లోక్‌సభలో 545 స్థానాలు ఉన్నాయి. వీటిని 33శాతం పెంచాలని కేంద్రం భావిస్తున్నట్టు తెలుస్తోంది. 33శాతం పెంపు అంటే మరో 180 స్థానాలు పెంచుకోవచ్చు. ఇదే జరిగిన లోక్‌సభలో సీట్ల సంఖ్య 545 నుంచి 725కు పెరుగుతుంది. 2024లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు లోక్‌సభ స్థానాల పెంపు సాధ్యం కాదు. ఎందుకు అంటే ఎన్నికలకు కొన్ని నెలలు మాత్రమే సమయం ఉంది. అంటే 2029 ఎన్నికల నాటికి లోకసభ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరిగే ఛాన్స్ ఉంది. దీని వల్ల ఆయా రాష్ట్రాల అసెంబ్లీ స్థానాల్లో కూడా భారీ మార్పులు వస్తాయని అంచనా వేస్తున్నారు.

# కాప్రా సర్కిల్‌లో అక్రమాల దందా

- టౌన్ ప్లానింగ్ అధికారులకు డబ్బే మూలమా.?
- లంచాలు ఇస్తే టౌన్ ప్లానింగ్ అధికారులు ఏదైనా చేస్తారా.?
- కూల్చిన భవనానికి అనుమతులు ఎలా ఇచ్చారు.?
- లంచాలు తీసుకుని ప్రభుత్వ ఉద్యోగులు ఏదైనా చేయొచ్చా.?
- వార్డ్ కార్యాలయం వెనుకనే అక్రమ నిర్మాణానికి ఇంత అవినీతా.?
- విజిలెన్స్ విభాగం నిద్రపోతుందా.? విచారణ చేస్తుందా.?
- అక్రమ నిర్మాణాలపై కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మౌనం ఎందుకు.?

**నాచారం (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గం లోని కాప్రాసరికిల్లో అవినీతి డిస్కో డాన్స్ చేస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మల్లాపూర్ వార్డ్ ఆఫీస్ వెనక అక్రమ నిర్మాణం జరుగుతున్న



టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించు కోకపోవడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణమని గతంలో(2021) గుర్తించి కూల్చివేతలు చేశారని పాత భవనానికి స్టీల్ ప్లస్ టు 2023 లో అనుమతులు ఇచ్చారని కూల్చివేసిన భవనాలకు నిర్మించిన తర్వాత కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ నియమ నిబంధనల ప్రకారం ఇచ్చారని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మరి కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడి ఇలా నిర్మాణం చేసిన తర్వాత కూడా అనుమతులు ఇవ్వడం ఏమిటని ఇలా జిహెచ్ఎంసి నియమనిబంధనలో నిర్మాణాల తర్వాత అనుమతులు ఇచ్చే సౌలభ్యం ఉందా.? కమిషనర్ రోనాల్డ్ రోస్ తెరపాలంటూ ప్రజలు ఉన్నత అధికారులను కోరుతున్నారు. స్టీల్ట్ లో రెండు షెటర్లు అదనంగా అక్రమంగా అంతస్తు వేస్తున్నారని వార్డు ఆఫీసు వెనక ఇంత అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారుల దృష్టికి రాకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

### కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మౌనం ఎందుకు.?

మల్లాపూర్ డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోతుందని స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అందిన కాడికి దండుకొని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తన డివిజన్ పరిధిలో స్థలాల కబ్జా చేసి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేసిన వాటికి కరెంటు, వాటర్, డ్రైనేజ్ పైప్ లైన్ కార్పొరేటర్ ఏర్పాటు చేయడం ఆయన అవినీతికి పరాకాష్టని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇందుకోసమేనా కేటీఆర్ రెండవ సారి కూడా పన్నాల దేవేందర్ రెడ్డి కి టికెట్ కేటాయించారని ప్రశ్నిస్తున్నారు. సాక్షాత్ వార్డు కార్యాలయం వెనుక గ్రామ కంఠస్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం పై గతంలో కార్పొరేటర్ అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు అయితే కార్పొరేటర్ కు రావలసింది రావడంతో మౌనం వహిస్తున్నారని ఇదే కాకుండా గ్రామకంఠం స్థలంతో పాటు అక్రమ నిర్మాణం అని అధికారులు కూల్చివేసిన తరువాత తిరిగి అనుమతులు ఇవ్వడం ఏ అధికారి ఇంత అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు.? దానిలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి హస్తం వెనక పూర్తి విజిలెన్స్ విచారణ చేపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. జిహెచ్ఎంసి నియమ నిబంధనలను తుంగలో తొక్కిన అధికారులు, కార్పొరేటర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.






పాత భవనాలకు కొత్తగా అనుమతులా.?

# మహిళ తో కాలు మొక్కుపిచ్చుకున్న మంత్రి మల్లారెడ్డి

- వక్స్ బోర్డ్ సమస్యను పరిష్కరించాలంటూ మహిళ ఆవేదన
- బోడుప్పల్లో మంత్రి మల్లారెడ్డి కి నిరసన సెగ



**బోడుప్పల్ (ప్రశ్న న్యూస్)** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వక్స్ బోర్డ్ సమస్యను తీర్చాలంటూ మంత్రిని నిలదీసిన స్థానిక మహిళలువక్స్ బోర్డ్ సమస్య తీర్చాలి అంటూ మంత్రి కళ్లు మొక్కిన ఒక మహిళా మంత్రి ముందే టిఆర్ఎస్ బిజెపి నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది.బీజేపీ కార్పొరేటర్ కు మద్దతుగా నిలిచినా మహిళలు కొంత మంది స్థానికంగా ఉన్న బీఆర్ఎస్ నాయకులే కుట్ర చేస్తున్నారని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసిన మహిళలు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588